17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
ఆదివారం | 28 జనవరి 2024 | పేజీలు 10

# అభివృద్ధి పనులను పూర్తి చేయండి ఎమ్మెల్యే...



**గాండ్లపెంట, మేజర్ న్యూస్ :**
మండలంలోని చేపడుతున్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి అధికారులకు సూచించారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ జగన్మోహన్ అధ్యక్షతన మండల స్థాయి సర్వసభ్య సమావేశంలో శాసనసభ్యులు డాక్టర్ పి వి సిద్ధారెడ్డి పాల్గొన్నారు. మొదట ఎమ్మెల్యే కు ప్రజాప్ర తినిధులు, అధికారులు పూలమాలలతో సత్కరించి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే శాఖల వారిగా ప్రతి ఒక్క అధికారితో మాట్లాడి ముఖ్య మంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి చేపట్టిన కార్యక్రమాలపై జరుగు తున్న అభివృద్ధిపై ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. మండల వ్యాప్తంగా చేపట్టిన పనులకు సంబంధించిన ఎం బుక్ రికార్డింగ్ ఎక్కడి వరకు జరిగినాయో ఇంకనూ రికార్డ్ చేయ నటువంటి పనులకు త్వరితగతిన ఎం బుక్ రికార్డ్ చేయాలని తెలిపారు. గడపగ డపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మంజూరైన నిధులతో చేపట్టిన పనులు ఏస్థాయిలో ఉన్నాయో అడిగి తెలుసుకు న్నారు. ఇప్పటివరకు ప్రారంభం కానటువంటి పనులను త్వరితగ తిన ప్రారంభించి పూర్తి చేసే విధంగా చూడాల ని అధికారులను ఆదేశించారు. అలాగే జగ నన్న చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించి సచివాలయం మిగతా 3లో


## రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడిద్దాం
- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ 05

## ముగిసిన ఎమ్మెల్యే దుద్దుకుంట పాదయాత్ర.. 08



## లేపాక్షి శిల్పకళా సంపద, తైలవర్ణ చిత్రాలు అమోఘం
- హైకోర్టు న్యాయమూర్తి మన్మధరావు 08


# జగన్‌కు ఓటమి అర్థమైంది!!

- సంతోషంగా దిగిపోతానంటున్నాడు
- రాష్ట్రానికి పట్టిన శని మరో 74 రోజుల్లో పోతుంది
- పోయేటప్పుడు ఇచ్చే నోటిఫికేషన్‌తో ఎవరిని మోసం చేయడానికి.?

- ప్రభుత్వం ఎన్ని కష్టాలు పెట్టినా కార్యకర్తలు టీడీపీ జెండా వదల్లేదు
- నా కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని వదలను
- ఖబడ్దార్ వైసీపీ గూండాల్లారా! జాగ్రత్త..
- ఉరవకొండలో రా! కదలి రా! సభలో నారా చంద్రబాబు నాయుడు

రాష్ట్రాన్ని ఎలా కాపాడు కోవచ్చో మీకు తెలియజేయడానికి ఉరవకొండకు వచ్చాను. మీ ఉత్సాహం చూస్తుంటే "మేమంతా మీ వెనుకే ఉన్నామ"ని చెప్పకనే తెలుస్తోంది. మీరు ముందు నడవండి, మేము మీ వెనుకే నడుస్తామని మీరు చెబుతున్నట్లుగా అర్థమౌతోంది. ఇంతమంది జనాల్ని చూస్తుంటే ఇదంతా నా పూర్వజన్మ సుకృతమని భావిస్తున్నాను. ఉరవకొండ ప్రజల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది.

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :**
రాష్ట్రమంతటా తెలుగుదేశం, జనసేన గాలి వీస్తోంది. ఇటీవల జగన్ ఇదే ప్రాంతంలో సభ పెట్టాడు. ఇందుకు సాక్ష్యం ఇక్కడున్న పోలీసులే. ఆ సభకు, ఈ సభకు చాలా వ్యత్యాసం ఉంది. ఇక్కడికి వచ్చిన జనం స్వచ్ఛందంగా వచ్చిన ప్రజలే. జగన్ సభలకు తరలించిన జనం కాదు. జనంలోని చైతన్యాన్ని 04





గెలుపే లక్ష్యంగా

# సైనికుల్లా పని చేద్దాం

**మండల పర్యటనలో కళ్యాణదుర్గం నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త తలారి రంగయ్య**

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శనివారం కళ్యాణదుర్గం వైసిపి సమన్వయకర్త తలారి రంగయ్య ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు గ్రామాల యందు పర్యటించారు. ముందుగా ఐదు కళ్ళు, యాటకల్లు, చిన్నంపల్లి, బొచ్చుపల్లి, చెర్లోపల్లి, కైరేవు లక్ష్మంపల్లి గ్రామాల్లో పర్యటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా తనకు నియోజకవర్గంలోని 20వేల మెజారిటీ ఇచ్చారన్నారు. ప్రస్తుతం జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కూడా ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, ఎంపీ అభ్యర్థిగా శంకర్నారాయణ కు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ముఖ్యంగా ప్రజా సంక్షేమానికి బీసీ సాధికారతకు సామాజిక న్యాయా నికి పెద్దపీట వేసిన వైయస్సార్‌సీపీని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు అందరూ సైనికుల్లా పనిచేసే మరొక్కసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీన ర్ శివన్న యాదవ్, ఎంపీపీ లక్ష్మీదేవి సోమనాథ్ రెడ్డి జడ్పిటిసి మంజునాథ్, సింగిల్ విండో ప్రెసిడెంట్ ఎర్రి స్వామి, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, నాయకులు ఎమ్మెస్ హనుమంత రాయుడు, బోయ తిప్పే స్వామి, పోస్టరామకృష్ణ, హరినాథ్‌రెడ్డి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



ఉరవకొండ నియోజకవర్గ కేంద్రంలో జరిగిన రా.. కదలిరా. బహిరంగ సభలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని గౌరవపూర్వకంగా కలసిన పరిటాల సునీతమ్మ.. అనంతరం జిల్లా తెదేపా నేతలతో కలిసి రా.. కదలిరా.. బహిరంగ సభలో పాల్గొన్న పరిటాల సునీతమ్మ..

## నేడు షర్మిలరెడ్డి పర్యటనను విజయవంతం చేయండి

### మండల కన్వీనర్ ఓబిరెడ్డి



గార్లదిన్నె మేజర్ న్యూస్ : ఏపీలో క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి 2024 దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని చేసే విధంగా కాంగ్రెస్ పార్టీని మరింత బలుపేతం చేసేందుకు ఆంధ్ర ప్రదేశ్ నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి కంకణం కట్టుకున్నారని గార్లదిన్నె మండల కన్వీనర్ ఓబిరెడ్డి అన్నారు. శనివారం మండల కన్వీనర్ ఓబి రెడ్డి మాట్లాడుతూ నేడు సాయంత్రం 5గంటలకు అనంతపురం జిల్లాలో లలిత కళాపరిషత్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం తో పాటు మండలం నాయకులు కార్యకర్తలు సమావేశాన్ని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నిర్వహిస్తున్నారని రాజశేఖర్ రెడ్డి అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మండల కన్వీనర్ ఓబిరెడ్డి తెలిపారు.

## రఘు సైనిక్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని సంగమేశ్వర సర్కిల్ సమీపంలో ఉన్న రఘు సైనిక్ పాఠశాలలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ రఘు తొలుత జాతీయ జెండా ఎగరవేసి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సురేష్, వైస్ ప్రిన్సిపాల్ సత్యవతి, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు గ్రహీతకు సన్మానం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : గణతంత్ర దినోత్సవ సందర్భంగా అనంత పురం జిల్లా కేంద్రంలో కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అధికారి అవార్డును కంబదూరు మండల విద్యాశాఖ అధికారి మదన్‌మోహన్ అందుకున్నారు. అవార్డు గ్రహీతకు శుక్రవారం కంబదూరు ఎంఆర్సిలో మండల విద్యాశాఖ అధికారి విజయ కుమారి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డెగావత రవీంద్రనాథ్, కంబదూర్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి, రామమోహన్ , వెంకటేశులు, చెన్న మల్లప్ప ఎంఆర్సి సిబ్బంది పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.

## ఉత్తమ సర్వేయర్ అవార్డు అందుకున్న దండు నరేష్



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో బాగంగా అనంతపురం జిల్లా కేంద్రంలోని శుక్రవారం పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జరిగిన వేడుకలలో తన వృత్తిలో ఉత్తమ ప్రదర్శన కనపరచినందుకు గాను బుక్కరాయ సముద్రం మండలం రెడ్డిపల్లి సర్వేయర్ గా విధులు నిర్వర్తిస్తున్న దండు నరేష్ జిల్లా కలెక్టర్ గౌతమి చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం చాలా సంతోషకరంగా ఉందని , వృత్తిపై మరింత బాధ్యతను పెంచిందని ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తానని దండు నరేష్ తెలిపారు.

## అన్ని విధాలా అండగా ఉంటాం



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండల జెసిఎస్ కన్వీనర్ పసులూరు బయప్ప రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి అనారోగ్యంతో జిల్లా కేంద్రంలోని మాధవి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న బుక్కరా యసముద్రం మండలం వైస్సార్సీపీ ఇంచార్జ్ ఆలూరి రమణారెడ్డి శనివారం హాస్పిట ల్ కి వెళ్లి పరామర్శిం చారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ అన్ని విధా లుగా అండగా ఉంటామని తెలియజేశారు. జడ్పిటిసి నీలం భాస్కర్, చెదుల్ల సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, జంతులూరు సర్పంచ్ లక్ష్మిరెడ్డి, లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటరమణచార్య 12వ వార్షికోత్సవం



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : పరమపిద శ్రీవెంకటరమణ చార్య గురువు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వెంకటరమణాచార్య గురువు 12వ వార్షికోత్సవం సందర్భం గా పరమ శ్రీ యోగ తపస్వి ఆశ్రమంలో శుక్రవారం వస్త్ర దాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బుక్కరాయ సముద్రం ఎంపీపీ సునీత హాజరయ్యారు . సంజీవపురం గ్రామంలో,ట్రస్ట్ సభ్యులు ఆధ్వర్యంలో వస్త్రధారణ కార్యక్రమాన్ని చేపట్టారు. ట్రస్ట్ అధ్యక్షులు యోగి ముక్తేశ్వరి మాత, వైస్ చైర్మన్ అశోక్ కుమార్, కోశాధికారి రామాంజనేయులు, మల్లికార్జున ట్రెజరీ నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

### నేడు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు

# వైఎస్ షర్మిల పర్యటన

### లలిత కళాపరిషత్‌లో జరిగే సమావేశానికి తరలి రండి

### - జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వడ్ల ఆంజనేయులు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షురాలుగా బాధ్యతలు తీసుకున్న వైఎస్ షర్మిల తొలిసారి నేడు ( ఆదివారం) అనంతపురానికి వస్తోందని, ఆమె ఆధ్వర్యంలో లలిత కళాపరిషత్ వేదికగా జరిగే కాంగ్రెస్ పార్టీ సమావేశానికి నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు వడ్ల ఆంజనేయులు, డిసిసి ప్రధాన కార్యదర్శి సోనియా సీన, ఏపీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోసా రాము పిలుపునిచ్చారు. డిసిసి అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రోడ్డు భవనాల అతిథి గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించి నాయకులు మాట్లాడారు. షర్మిల కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవాన్ని తీసుకొచ్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల పర్యటన చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే ఎంతోమంది కాంగ్రెస్ పార్టీ లోకి చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలన్న దివంగత వైయస్సార్ కలలను నిజం చేసేందుకు ఆమె పూర్తి విశ్వాసంగా ఉన్నట్లు పేర్కొన్నారు. గతంలో పార్టీ నుంచి వెళ్లిపోయిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు సాదర ఆహ్వానం తెలుపుతున్నట్లు పిలుపునిచ్చారు. జిల్లాలో నెలకొన్న సమస్యలను, పార్టీ బలోపేతానికి అనుసరించే వ్యూహాలను సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు ఎన్. రఘువీరారెడ్డి, పీసీసీ మాజీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, తులసి రెడ్డి, మాజీ పీసీసీ అధ్యక్షులు సాకే శైలజనాథ్, పలువురు సీనియర్ నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. అగ్రనేత రాహుల్ చేపట్టిన జూడో న్యాయ యాత్ర భగ్నం చేసేందుకు అక్కడి అధికార భాజాపా ప్రభుత్వాలు ఎన్నో అడ్డంకులు సృష్టిస్తున్నారని విమర్శించారు. యాత్ర విజయవంతం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం రాష్ట్ర కార్యదర్శి రేగాటి చెన్నప్ప, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి అబ్బాస్, వజ్రకరూర్, ఉరవకొండ పార్టీ మండల అధ్యక్షులు పంది కుంట శ్రీకాంత్ వర్మ, ఇంద్రావతి ఓబులేసు, పట్టణ అధ్యక్షులు సుధాకర్, కె. పి వన్నూరు స్వామి, ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ కాన్వాయ్‌తో చంద్రబాబు బహిరంగ సభకు దండు శ్రీనివాసులు



శింగనమల మేజర్ న్యూస్ : శింగనమల మండలం కేంద్రం నుండి రా కదలిరా ఉరవకొండ బహిరంగ సభకు శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలంనరసానాయుడు, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం భారీ కాన్వాయ్ తో దాదాపుగా ఎనిమిది వందల మంది తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వెళ్లారు. అనంతరం ఉరవకొండ కు చేరుకున్న దండు శ్రీనివాసులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో తరలివచ్చిన అభిమానులకు నాయకులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి దండు శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ

**యువగళంతో యువతకు 20 లక్షల ఉద్యోగాలు : కొత్తపల్లి మల్లికార్జున**



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని 2వ వార్డ్ పడమట గేరి నందు తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు శనివారం పర్యటించారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీలో భాగంగా కౌన్సిలర్లు పర్యటిస్తూ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలనుప్రజలకు వివరించారు. అలాగే వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి యువతను నిరుద్యోగంతో కలచి వేసిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే యువ గళం కార్యక్రమంతో 20 లక్షల ఉద్యోగాలు యువతకు ఇవ్వడానికి చంద్రబాబు గ్యారెంటీ అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రహీం కౌన్సిలర్లు విజయ్ కుమార్ ,మల్లికార్జున, షేక్షావలి ,తలారి అరుణ, జింక లక్ష్మీదేవి, రేష్మ పర్వీన్, జ్యోతి తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం



యాడికి, మేజర్ న్యూస్ : శనివారం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. రాఘవేంద్ర కాలనీకి చెందిన వెన్నపూస రామంజిరెడ్డి మొదటి వర్ధంతి సందర్భంగా భార్య నాగ సునీత, కుమారుడు హరినాథ్ రెడ్డి, కూతురు తన్మై వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మీరు పిల్లాపాపలతో సుఖంగా ఉండాలని వారు దీవించినట్లు నిర్వహణలో బత్తుల ప్రసాద్ తెలిపారు.



## కొరివిపల్లిలో సిపిఐ నూతన గ్రామ కమిటీ ఎంపిక

శింగనమల మేజర్ న్యూస్ : శింగనమల మండల పరిధిలోని కొరివి పల్లి గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సింగనమల నియోజకవర్గం కార్యదర్శి టి నారాయణస్వామి ఆధ్వర్యంలో శనివారం సిపిఐ గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పార్టీని బలోపేతం చేసేందుకు నూతన శాఖలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పార్టీకి శాఖలు పట్టుకొమ్మల్లా%శీ%టివని తద్వారా పార్టీ బలపడుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం శాఖ కార్యదర్శిగా ఎన్ కుల్లాయప్ప సహాయ కార్యదర్శిగా ఎన్ పెద్దక్క డి నారాయణస్వామి కమిటీ సభ్యులుగా ఓబుళపతి నారాయణమ్మ తిరుపాలమ్మ వి వెంకటనారాయణ నాగభూషణ తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజవర్గ నాయకులు కరుణ, చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి నేసేమధు తదితరులు పాల్గొన్నారు.

## భారీగా బయలుదేరిన తెలుగు తమ్ముళ్లు



అనంతపురం, మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనంత పురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం లో కదలిరా కార్యక్రమానికి గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో ఉన్నటువంటి తెలుగు తమ్ముళ్లు భారీగా బయలు దేరారు. అనంతరం తెలుగు తమ్ముళ్లు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ గ్రామంలో కూడా రాక్షస పాలన ఎలా ఉంటుందో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసి చూపించారు వీటితోపాటు రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య మహిళలకు భద్రత లేకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ రాష్ట్ర ప్రజలను ఇబ్బందులకు గురిచేశారు. రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే 2024లో ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. రా కదిలిరా ప్రోగ్రాంలో తెలుగు తమ్ముళ్లు సీఎం అంటూ చంద్రబాబును చూడగానే పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఏది ఏమైనా మనమందరం కలిసికట్టుగా పార్టీ కోసం సైనికుడల్లా పనిచేయాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పర రామాంజనేయులు, బి మోహన్ కృష్ణ, కొటం మాలిక్, నల్లబోతుల శ్రీనివాసులు, సుంకప్ప, మూడో వార్డు సూరి యుగంధర్, రమణ, మాధవయ్య, గాదలింగేశ్వర గౌడ్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## పిఆర్‌టియూ నూతన కార్యవర్గముల ఎన్నిక

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు మిట్టా క్రిష్ణయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏఎమ్ గిరిప్రసాద్ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా అధ్యక్షులుగా టీ పురుషోత్తం రెడ్డి ,ప్రధాన కార్యదర్శిగా జి తిమ్మారెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులుగా బి.రామకృష్ణారెడ్డి ,ప్రధాన కార్యదర్శిగా టి చంద్రశేఖర్ రెడ్డిని ఎన్నుకున్నట్లు ఉమ్మడి అనంతపురం జిల్లా పిఆర్టియు సమన్వయకర్త శ్రీ యన్ విష్ణువర్ధన్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పిఆర్టియు కృషి చేస్తుందని, ప్రభుత్వం పిఆర్సి ని ప్రకటించాలని, పెండింగ్ ఉన్న బకాయిలను చెల్లించాలని ప్రభుత్వాన్ని వారు కోరారు.

## ప్రతిష్టాత్మకంగా కులగణన సర్వే

### - మండల బిసి సెల్ అధ్యక్షుడు పులకుర్తి చంద్ర



**డి హిరేహల్, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారని మండల బిసి సెల్ అధ్యక్షుడు పులకుర్తి చంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల గణన సర్వే శిక్షణ కార్యక్రమాన్ని పులకుర్తి గ్రామములోని వందేళ్ల తర్వాత కుల గణనపై సర్వేను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని, ఈ సర్వే ద్వారా ప్రజల సామాజిక, ఆర్థిక, విద్యజీవన విధానం తెలుస్తుందన్నారు. సర్వేకు వెళ్లిన సిబ్బంది ప్రజలతో మంచిగా ప్రవర్తించి వివరాలు తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కుల గణన నిర్వహించే సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సర్వే పై అపోహలు తొలగించాలన్నారు. గ్రామంలోని 10 క్లస్టర్స్ ఉన్నాయని, కుటుంబ సభ్యులను మ్యాపింగ్ చేసేటప్పుడు జాగ్రత్త వహించాలన్నారు. సకాలంలో సర్వేకు గ్రామ ప్రజలు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం సిబ్బంది, వెల్ఫేర్ అసిస్టెంట్ దివ్య, గ్రామ వాలంటీర్లు పంపాపతి, మహేష్, అంబన్న, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వాయిస్ ఆఫ్ యంగ్ ఇండియా సదస్సును జయప్రదం చేయండి



**రాయదుర్గం టౌన్ న్యూస్ :** ఈ నెల 29న విజయవాడలో జరిగే వాయిస్ ఆఫ్ యంగ్ ఇండియా సదస్సు కు సంబందించిన కర పత్రికలను రాయదుర్గం నియోజకవర్గ కార్యదర్శి కోట్రెష్ శుక్రవారం పట్టణంలో విడుదల చేశారు. కోట్రేసు మాట్లాడుతూ భారత దేశంలో స్వాతంత్రం ఆవిర్భావం నాటి నుండి నేటి వరకు దేశం ఎదుర్కొంటున్న సమస్యల్లో అతి ప్రధాన సమస్యలు పేదరికం'నిరుద్యోగం . దేశం లో "చట్టసభలకు" లోకసభ ' రాష్ట్రాల అసెంబ్లీలకు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయ పార్టీలు యువతను ఆకర్షించడానికి నిరుద్యోగ నిర్మూలనను ఓటు బ్యాంకు నినాదంగా మార్చివేసాయినీ నిరుద్యోగ నిర్మూలన ఎన్నికల్లో రాజకీయ నినాదంగానే మిగిలి పోయిందినీ.కేంద్ర ప్రభుత్వం ఆదీనంలో ఉన్న 12 కోట్ల 8 లక్షల ఉద్యోగాలు భర్తీ కై కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న నిరుద్యోగ వ్యతిరేఖ విధానాలను యువతకు వివరించి యువతను చైతన్యం చేసి,కేంద్రంలో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి, విద్య, వైద్యం, ఉపాధి హక్కులను కాలరాస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రకభుత్వానికి వ్యతిరేఖంగా పోరాటాలకు సిద్దమై హక్కులను కాపాడుకోవడం కోసం వాయిస్ ఆఫ్ యంగ్ ఇండియా సదస్సుఉండేబోతుందినీ ఈ సదస్సుకు యువత, నిరుద్యోగులు పెద్ద ఎత్తు తరలి రావాలినీకోరారు. ఈకార్యక్రమంలో రాయదుర్గం తాలూకా కార్యవర్గ సభ్యులు యోగేంద్ర నాయకులు తేజ రాజు వంశీ శివ భగవత్ హరి వరుణ్ పాల్గొన్నారు.

### వాల్మీకి బిఆర్ నాయుడు ఆధ్వర్యంలో

## వందమంది జనసేనలో చేరిక



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గ జనసేన యువ నాయకులు వాల్మీకి బిఆర్ నాయుడు ఆధ్వర్యంలో 100 మందికి పైగా యువకులు జనసేన పార్టీలో చేరారు. శనివారం గుంతకల్లు పట్టణానికి చెందిన దాదాపు 100 మందికి పైగా జనసేన పార్టీ కాండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగిందని జనసేన యువ నాయకులు వాల్మీకి బిఆర్ నాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ వ్యవస్థాపకులు పవన్ కళ్యాణ్ ఆశయాలకు అన్నగుణంగా పార్టీ బలోపేతం కోసం ఒక సైనికుడుల పనిచేస్తామన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో అవినీతి పాలనకు అంతం పలికేందుకు యువతి యువకులు ఎదురు చూస్తున్నారన్నారు. త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన – టిడిపి కూటమి అభ్యర్థి విజయమే లక్ష్యంగా గుంతకల్లు నియోజకవర్గంలో అందరిని కలుపుకొని జనసేన జెండా ఎగరవేస్తామన్నారు. జనసేన పార్టీ వ్యవస్థాపకులు పవన్ కళ్యాణ్ ఆశయాలు మెచ్చి జనసేన పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు.

## ముఖ్యమంత్రి అభ్యర్థిగా బీసీ వ్యక్తిని ప్రకటించే దమ్ము రాజకీయ పార్టీలకు ఉందా ?



**రాయదుర్గం టౌన్ న్యూస్ :** రాయదుర్గం పట్టణంలోని పేరు తేరు బజార్లో బహుజన సమాజ్ పార్టీ బహుజన రాజ్యాధికారం బహిరంగ సభ శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అధ్యక్షత జిల్లా అధ్యక్షుడైన గద్దెల నాగభూషణం వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర కోఆర్డినేటర్ మల్లేకర్, రాష్ట్ర కార్యదర్శి రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి చిందనూరు నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేను ఎమ్మెల్యే అభ్యర్థిగా బహుజన సమాజ్ పార్టీ తరఫున పోటీ చేయుచున్నానని తెలిపారు. ప్రస్తుతం మన రాష్ట్రం,దేశంలో జరుగుచున్న బహుజనల అన్యాయాలను ఎండగట్టుతూ బహుజనలందరూ ఐక్యంగా ఉండి ఓటును అమ్ముడు పోకుండా మీ ఓటు మీరే స్వతంత్రంగా ప్రజాస్వామ్యబద్ధంగా బహుజనుల కొరకు నిలబడినటువంటి నాకు ఓటు వేసి సపోర్ట్ చేయాలని కోరారు. బహుజన సమాజ్ పార్టీ రాష్ట్రలో ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఒక బిసి కమ్యూనిటీకి సంబంధించిన వ్యక్తిని ప్రకటించడం జరిగినదన్నారు. రాష్ట్రంలో పరిపాలిస్తున్నటువంటి అధికార పార్టీ కావచ్చు ప్రతిపక్ష పార్టీ కావచ్చు బీసీని సీఎం గా చేస్తామని ప్రకటించే దమ్ము ఉందా? అని సవాల్ విసిరారు. రాష్ట్రం నందు ఇప్పటి వరకు కేవలం రెండే రెండు వర్గాల వారు రాష్ట్రాన్ని పాలించుచున్నారు కాబట్టి రాబోవు తరానికి బహుజనులందరూ ఏకమై బహుజనలను అయినా బిసి బిడ్డలను రాజ్యాధికారం చేయుటకు మనమందరం కట్టుబడి ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. స్టేట్ కోఆర్డినేటర్ మలకాల్, స్టేట్ కార్యదర్శి మరియు రాయదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి చిందనూర్ నాగరాజు, జిల్లా అధ్యక్షులు గద్దల నాగభూషణం. జిల్లా ఉపాధ్యక్షులు కాసినేని నాగరాజు, రాయదుర్గం తాలూకు ఇంచార్జ్ టీ ఉలిగప్ప, రాయదుర్గం పట్టణం అధ్యక్షులు నాగరాజు,ఐదు మండలాల కార్యకర్తలు ప్రజలు భారీ ఎత్తున హాజరు కావడం కావడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాలూకా ఇన్చార్జి ఉల్లిగప్ప, ఆర్యవైశ్య మహాసభ రీజనల్ కోఆర్డినేటర్ నగురూరు చంద్ర మహేష్, రాయదుర్గం అధ్యక్షులు జి నాగరాజు, ఉపాధ్యక్షులు గంగాధర్, కరీం సాబ్,వడ్డే శ్రీరాములు, కనేకల్ మండల అధ్యక్షుడు కురుబ మల్లికార్జున,రాయదుర్గం మండల అధ్యక్షుడు పి రాజు, ఇతర మండల అధ్యక్షులు మరియు కార్యకర్తలు సమావేశం పాల్గొన్నారు.

## దేవాలయంలో ప్రత్యేక పూజలు



**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో ఉన్నటువంటి శ్రీ హరిహరపుత్ర దేవాలయంలో శనివారం నాలుగు గంటలకు స్వామివారికి ప్రత్యేక పూజలు అలంకరణ చేసి స్వామివారిని అలంకరించారు. అనంతరం ఆలయ గురు స్వాములు మాట్లాడుతూ ఇక్కడ ఉన్నటువంటి అయ్యప్ప స్వామి దేవాలయానికి చుట్టుప్రక్కల గ్రామాల నుండి గాక రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున తరలివస్తారు ఈ మహిమ గల హరిహర పుత్రుడు దేవాలయానికి ప్రతి సంవత్సరం మాల ధరించిన హైదరాబాద్ స్వాములు వేరే రాష్ట్రాల స్వాములు కూడా పాదయాత్రకు వచ్చినప్పుడు ఈ దేవాలయం గురించి అడిగి తెలుసుకోవడం మరియు వారు వేరే వారికి చెప్పడం వలన ఈ దేవాలయం అభివృద్ధి చెందుతుందని ఆలయ గురుస్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రెండు గ్రామాల్లో డిఎస్పి గ్రామ సభలు

**యాడికి, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆదేశాలమేరకు యాడికి, మండల పరిధిలోని గుడిపాడు నిట్టూరు గ్రామాల్లో శనివారం తాడపత్రి డిఎస్పిగంగయ్య, యాడికి సిఐ నాగార్జునరెడ్డి గ్రామస్తులతో గ్రామ సభలు నిర్వహించారు. గ్రామాల్లో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన వెంటనే మా దృష్టికి తీసుకురావాలంటూ అంతేకాక చిన్నపిల్లలు మిస్సింగ్ అయినా, పేకాట, మట్కా, చిన్న వయసులో పెళ్లిళ్లు జరిపిన మా దృష్టికి తీసుకురావాలని వెంటనే వాటిపై చర్యలు తీసుకుంటామంటూ డిఎస్పి గ్రామస్తులకు సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో ఎలాంటి ఫ్యాక్షన్ జోలికి వెళ్లిన పోలీస్ రియాక్షన్ వేరుగా ఉంటుందని చట్టాలు గట్టిగా ఉన్నాయి అందరూ జాగ్రత్తగా ప్రవర్తించాలని చిన్న చిన్న సమస్యలు వచ్చినా మా దృష్టికి తీసుకురావాలి తప్ప మీరే మీరు గొడవలు పడి గ్రామాల్లో ప్రజలకు ఇబ్బంది పెడితే ఉపేక్షణ అనేదే లేదంటూ డిఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలందించిన ఎస్ఐ శివకు ప్రశంసా పత్రం అందజేత



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు బెలుగుప్ప పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ శివకు జిల్లా అధికారులు ప్రశంసా పత్రము అందజేశారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అనంతపురం జిల్లా కేంద్రంలో ఎస్సై శివకు జిల్లా కలెక్టర్ గౌతమి, జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బు రాజన్ చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకోవటం జరిగింది.

## కరిగానపల్లి రోడ్డును బాగు చేసిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కరిగానిపల్లి అపిలేపల్లి వరకు ప్రధాన రోడ్డును ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మట్టివేసి రోడ్డు మరమ్మతులు చేశారు. కుందుర్పి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఉమామహేశ్వర ఆధ్వర్యంలో ఏడురోజుల పాటు కరిగానిపల్లి గ్రామంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మూడవరోజు శనివారం నాడు కరిగానపల్లి అపిలేపల్లి ప్రధాన రహదారికి మట్టివేసి రోడ్డుకు మరమ్మతులు చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పూర్తి చేయండి ఎమ్మెల్యే..

మొదటి పేజీ తరువాయి

వారిగా వివరాలను తెలుసుకు న్నారు. గడిచిన నాలు గున్నర సంవత్సరాల కాలంలో ప్రతి ఒకరూ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలలో ముం దుండి మంచి సమన్వ యంతో పని చేశారని వారిని అభినందిం చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గజ్జల రవీంద్రా రెడ్డి, జిల్లా జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఫయాజ్ అలీ, వైస్ ఎంపీపీలు గంగోజమ్మ, భారతీ ప్రతాప్ రెడ్డి, ఎంపీడీఓ రామనాయక్, సర్పం చులు భూక్య శాంత మ్మ, భూక్య రవీంద్ర నాయక్, శివప్ప నాయుడు,సుధాకర్, మండల వ్యవసాయ శాఖ అధికారిని లక్ష్మీ ప్రియ, ఈసీ సుబ్బా రెడ్డి, ఎంఈఓ కృష్ణ నాయక్ ,హౌసింగ్ ఏఈ చంద్రారెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతమ్మ, ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మహేశ్వరి మారుతి, ఇతర అధికారులు పాల్గొ న్నారు.

## అవార్డు గ్రహీతకు సన్మానం



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** ఉత్తమ సేవలు అందించినందుకు గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని అవార్డు అందుకున్న అవార్డు గ్రహీత కటిక హనుమోజిరావు ను మహర్షి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. రాయదుర్గం ఖజానా శాఖలో సీనియర్ అకౌంటెంట్ గా పనిచేస్తున్న అవార్డు గ్రహీతకు బెస్ట్ ఎంప్లాయిస్ అవార్డును శుక్రవారం అవార్డు గ్రహీత జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగింది. ఈ తరుణంలో రాయదుర్గంలో పలు పాఠశాలల్లో పనిచేస్తున్న ఆయా శాఖలకు చెందిన తలారి రాజప్ప, తలారి రామాంజనేయులు తదితరులు ఆయనను పట్టణంలోని ఖజానా శాఖ కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాఖా పరంగా మరిన్ని ఉత్తమమైన సేవలు అందించి భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలని వారు సూచిం చారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రామాంజనేయులు, రామ కృష్ణ నాయుడు రామకృష్ణ నాయుడు, ఈశ్వర్, శీన, గోవిందరాజులు పలు శాఖలకు చెందిన వాల్మీకి సామాజిక వర్గం ఉద్యోగులు పాల్గొన్నారు.

# జిల్లా ఉప రవాణాశాఖ కమిషనర్‌కు ఉత్తమ అధికారి అవార్డు ప్రదానం



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం జరిగిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి నుంచి జిల్లా ఉపరవాణా శాఖ కమిషనర్ ఎం.వీర్రాజు ఉత్తమ అధికారి అవార్డును అందుకున్నారు. విధి నిర్వహణలో అందించిన సేవలను గుర్తించి ఆయనకు అవార్డు ప్రధానం చేశారు. వీర్రాజు అనకాపల్లిలో ఆర్టీవోగా పనిచేస్తూ డిటిసి పదోన్నతి పొంది ఏడు నెలల క్రితం అనంతపురముకు వచ్చారు. ఆయన ఇక్కడ డిటిసిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రతి నెల చివరి శుక్రవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన రోడ్డు భద్రతపై సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నారు. విస్తృతంగా పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు, డ్రైవర్లకు రోడ్డు నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు, చేపట్టారు. వాహనాల తనిఖీలు, ట్యాక్స్ వసూలులో రాష్ట్ర రవాణా శాఖ ఇచ్చిన టార్గెట్‌ను పూర్తి చేశారు. జిల్లాలో వాహనాల రిజిస్ట్రేషన్‌లు అత్యధికంగా జరిగేలా చర్యలు చేపట్టారు. ముఖ్యంగా రాష్ట్ర రవాణా శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న దాదాపు 89 వేల ఆర్‌సి, లైసెన్స్ కార్డులను ముద్రించి పోస్టు ద్వారా వాహనదారుల ఇళ్లకే కార్డులను చేరవేయడంలో డిటిసి వీర్రాజు ప్రత్యేక చొరవ చూపారు. ఆయన సేవలను గుర్తింపుగా జిల్లా ఉత్తమ అధికారి రావడంపై జిల్లా రవాణా శాఖ కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ డిటిసికి శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా సంక్షేమ అధికారులకు ఉత్తమ అవార్డులు ప్రదానం





**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రభుత్వ అధికారులకు, ఉద్యోగులకు విధి నిర్వహణలో అందించిన విశేష సేవలు ఆధారంగా శుక్రవారం అనంతపురం గ్రామంలో జరిగిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఎం గౌతమి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు ప్రశంస పత్రం ప్రధానం చేశారు.ఈ వేడుకల్లో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ జెడి మధుసూదన్ రావు, జిల్లా బీసీ సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారిలు జిల్లా కలెక్టర్ నుంచి ప్రశంసపత్రం అందుకున్నారు. వారికి ఆయా శాఖల కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రూప్ 1,2 ఉచిత శిక్షణకు సంప్రదించండి

### బీసీ స్టడీ సర్కిల్ సంచాలకులు కుష్బూ కొఠారి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 1,2 ప్రిలిమినరీ పరీక్షకు ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి హాజరయ్యే విద్యార్థులకు బీసీ స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత శిక్షణను ఇస్తున్నామని, ఈ శిక్షణకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు అనంతపురం జిల్లా కేంద్రంలోని బీసీ స్టడీ సర్కిల్లో సంప్రదించి సద్వినియోగం చేసుకోవాలని స్టడీ సర్కిల్ సంచాలకులు కుష్బూ కొఠారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ స్టడీ సర్కిల్లో గత నెల 28 నుంచి గ్రూప్1, 2 పరీక్షలకు హాజరయ్య యువతకు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో శిక్షణను ప్రారంభించామన్నారు. శిక్షణ తరగతులలో ప్రతిరోజు సబ్జెక్టుకి సంబంధించి ప్రాక్టీస్ టెస్టులు, గ్రాండ్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్టడీ సర్కిల్లో లైబ్రరీ సౌకర్యం, స్టడీ మెటీరియల్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. శిక్షణ కాలంలో అభ్యర్థులకు స్టైఫెండ్, బుక్ అలవెన్స్ లాంటి సౌకర్యాలను కూడా కల్పిస్తున్నట్లు అన్ని తెలిపారు. కావున పరీక్షలకు హాజరయ్యే ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ విద్యార్థులకు ఇది మంచి సదవకాశమని, అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

# పట్టణంలో అభివృద్ధి పనులకు మహర్దశ

### గ్యాస్ గోడౌన్ వద్ద రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనుల పరిశీలన

### పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచన

### స్థానిక సర్పంచ్ మీనుగ లలిత, ఉరవకొండ ఎంపీపీ వెలిగొండ నరసింహులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైకాపాలనలో సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులకు మహర్దశ కల్పిస్తున్నట్లు, మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి ప్రత్యేక చొరవతో మేజర్ పంచాయితీ పరిధిలోని పలు కాలనీల్లో సిసి రోడ్లు, డ్రైనేజీ పనులకు అవసరమైన నిధుల మంజూరుకు ఎంతగానో కృషి చేసినట్లు ఉరవకొండ సర్పంచ్ మీనుగ లలిత, ఎంపీపీ వెలిగొండ నరసింహులు, పార్టీ పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు బసవరాజు అన్నారు. ఉరవకొండ గుంతకల్ ప్రధాన రహదారి నుంచి గ్యాస్ గోడౌన్ వరకు లత్తవరం రోడ్డును కలుపుతూ జరుగుతున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులను వైకాపా నాయకులతో కలిసి సర్పంచ్ మీనుగలలిత శనివారం పరిశీలించారు. పంచాయితీ నిధులు రూ.14లక్షలు, పంచాయితీ ఎఫ్ ఎఫ్ సి నిధులు రూ.8లక్షలు, రెండు వరసల సిమెంటు రోడ్డు, రూ.10లక్షల మండల ఎఫ్ ఎఫ్ సి నిధులతో మురుగు కాలువ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నట్లు తెలిపారు. మిగిలిన అదనపు పనుల నిర్మాణానికి అవసరం అయిన నిధులు ఖర్చు చేస్తున్నట్లు, రోడ్డు, డ్రైనేజీ పనులకు మొత్తంగా రూ.40లక్షల నిధులు వెచ్చిస్తున్నట్లు గుర్తు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లలిత, ఎంపీపీ వెలిగొండ నరసింహులు మాట్లాడుతూ పట్టణంలో అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ఇబ్బందులు ఉన్న ప్రతి కాలనీలో రూ.లక్షల్లో నిధులు వెచ్చించి సిమెంటు రహదారులు, మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టినట్లు చెప్పారు. భవిష్యత్తులో ప్రజల తాగునీటి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పట్టణంలోని పలు వార్డుల్లో బోర్ వెల్ సిస్టం ట్యాంకులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొత్తగా గ్యాస్ గోడౌన్ వద్ద సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులు చేపట్టడంతో ఇటువైపు రాకపోకలు సాగించే ప్రజల ఇబ్బందులు పూర్తిస్థాయిలో తొలగనున్నట్లు చెప్పారు. గతంలో వర్షం వచ్చిన ప్రతిసారి నీరు నిలిచిపోవడంతో రహదారి గుంతల మయంగా మారి వాహనదారులతోపాటు రాకపోకలు సాగించే ప్రజలు ఇబ్బందులు పడేవారని గుర్తు చేశారు. ఇక్కడ ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు రూ.లక్షల్లో నిధులు మంజూరు చేయడం గొప్ప విషయం అన్నారు. ఇక్కడ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన పంచాయితీ పాలకవర్గం, మండల పరిషత్ పాలకవర్గానికి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజల బాగు కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, రాష్ట్రంలో అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తున్న వైకాపా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి , మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డికి ప్రజలు అండగా నిలవాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, కార్పొరేషన్ డైరెక్టర్ కౌడిక గోవిందు, ఆటో శీనా, అంగదాల అంజి, పచ్చి రవి, గిరిశాల విశ్వనాథ్, పెద్ద బీమా, ఆసిఫ్, తాజు, అమర్నాథ్, జోగి బీమా, కో ఆప్షన్ సభ్యులు పామిడి సలీం, ముందాస్ ఓబులేసు, నిమ్మల వెంకటరమణ, గురికాల ఓబులేసు, వేమన్న తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌కు ఓటమి అర్థమైంది!!

మొదటి పేజీ తరువాయి



బట్టి ఈ విషయం స్పష్టమౌతోంది. మీ ఉత్సాహాన్ని జగన్ చూశాడంటే ఆయనకు నిద్ర పట్టదు. అందుకే బీమా పథకాన్ని తీసేశాడు.

మళ్లీ బీమా పథకం తెచ్చే బాధ్యత టీడీపీ, జనసేనది. ఎక్కడ పోయినా జనం ఉత్సాహం, అభిమానం చూపిస్తున్నారు. వైసీపిని భూస్థాపితం చేయాలి. డీఎస్సీ లేదు, జాబ్ క్యాలెండర్ లేదు, ఒక్క ఉద్యోగం లేదు, ఇంకా ఎవరిని మోసం చేస్తారు?. మేం అధికారంలో ఉన్నప్పుడు ఐటీ ఉద్యోగాలు, టీచర్ ఉద్యోగాలిచ్చా. మద్యం షాపులతో మంది ప్రాణాలు తీస్తున్నాడు. టీడీపీకి, వైసీపీకి ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గ్రహించాలి. మేం విద్యకు ప్రాధాన్యత ఇచ్చాం. సెంట్రల్ యూనివర్శిటీలు తెచ్చాం.

మీరు పది అడుగులు ముందుకు వేయండి, నేను వంద అడుగులు ముందుకు వేస్తా. నా ఆలోచన అంతా ఇంకో 25 సంవత్సరాలు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలన్నదే నా ఆలోచన. పరిశ్రమలు వస్తాయి. వర్క్ ఫ్రం హెూం కు శ్రీకారం చుడతాం. ఉద్యోగాలే మీ డోర్ కొట్టేలా చేస్తాను. హామి ఇస్తాం. అమ్మా నాన్న పైన ఆధార పడాల్సిన అవసరంలేదు. మీ కుటుంబ పెద్దగా ఉంటా. రాబోయే రోజుల్లో ఐటీ కోసం ప్రయత్నం చేశా, అనంతపురం కు వస్తే నాకు ఎంతో సంతోషం. వస్తూ చూశా. భవిష్యత్తు సోలార్, విండ్ ది. కరెంటు కొరత ఉంది. కరెంటు కొరత లేకుండా చేశానా లేదా? నేనున్నప్పుడు కరెంటు కోత ఉండేదా? కరెంటు చార్జీలు తగ్గిస్తాము గాని పెంచము. వైసీపీని నమ్మి ఓటేశారు. నిండా మునిగారు.

అనంతపురానికి జీవనాడి లాంటి డ్రిప్ ఇరిగేషన్‌ను మరలా తీసుకు వస్తా. బైరవానితిప్ప, గుంతకల్లు పెండింగ్‌లో ఉన్న లిఫ్ట ఇరిగేషన్, సెంట్రల్ యూనివర్సిటీలను పూర్తి చేస్తాం. గార్లదిన్న, శింగనమలలో షాదీఖానాలు పెడతాం. రద్దు చేసిన సబ్ ప్లాన్‌లు మరలా తీసుకు వచ్చి వెనుకబడ్డ వర్గాలకు అండగా ఉంటాం. వారిని ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా పైకి తీసుకు వచ్చి వారి రుణాన్ని తీర్చుకుంటాను. తెలుగుదేశాన్ని ఆశీర్వదించమని బీసీలను కోరుకుంటున్నాను. గండికోట, నిట్టూరు, బుక్కాపురం లిఫ్ట ఇరిగేషన్ ను పూర్తి చేస్తాం. చిత్రావతి నదిపై తాడిపత్రి-పులివెందుల బ్రిడ్జి నిర్మాణ పూర్తి చేస్తాం. ఉరవకొండలో ఉన్న చేనేత కార్మీకులకు చేయూత నందిస్తాం. జీడిపల్లి రిజర్వాయూర్ నష్ట పరిహారం ఇస్తాం.

నేను ఎక్కువగా ప్రాధాన్యతనిచ్చే జిల్లా అనంతపురం. నాకు గుండెకు దగ్గరగా ఉండే జిల్లా అనంతపురం. ఒకప్పుడు నీళ్లు లేక పంట రాకపోతే ఉంటే మొట్టమొదటి సారి వేరు శనగ పంటకు ఇన్ పుట్ సంబ్సిడీను ఇచ్చాం. రైతాంగాన్ని ఆదుకున్నాం. కరువు ఏర్పడినప్పుడు రైతులు పశువులను మేపుకోవటానికి క్యాంపులు పెట్టాం. అప్పటినుంచి అనంతపురానికి నీళ్లు తీసుకురావాలని ఆకాంక్ష పెరిగింది. హంద్రీ-నీవాను తీసుకువచ్చాం. ప్రతీ ఎకరాకు నీళ్లిచ్చి, పేదరికం లేకుండా చేసి, రైతు తన పొలంలో బంగార పండించే వరకు మీకు అండగా నేన ఉంటా. దాన్ని చేసి చూపిస్తా. ఈసారి మీరిచ్చే ఫలితాలు జగన్ కు దిమ్మతిరగాలి. టీడీపీ జెండా ఎగిరి, వైసీపీ జెండా భూస్తాపితమవ్వాలి.

మన భవిష్యత్తే మనందరి ధ్యేయం. నం.1 కమ్యునిటీగా తెలుగు కమ్యునిటీగా మార్చే బాధ్యత నాది. ఇక్కడ పుట్టి ఈరోజు ఐటీ అభ్యర్థులగా ఉండటానికి పునాదిని వేసింది నేను. హైదరాబాద్‌లో నాలెడ్జ్‌కు పునాది వేసింది నేను. మళ్ళీ ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ప్రతీ వ్యక్తిని పైకి తీసుకు వచ్చే బాధ్యత తెలుగుదేశం-జనసేన తీసుకుంటుంది. జగన్ రెడ్డి నువ్వు సిద్ధమైతే నిన్ను దించటానికి మేము సిద్ధం. రాతియుగం పోయి స్వర్ణ యుగం వస్తుందని చంద్రబాబు తెలిపారు.

## కుందుర్పిలో నేడే టాలెంట్ టెస్ట్

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ వధాన్యజన సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్ ఆదివారం ఉదయం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు, ఎస్కే చరిటబుల్ ట్రస్ట్ వ్యవస్థపకులు లెనిన్ బాబు తెలిపారు. గణితమేధావి శ్రీనివాస రామానుజన్ జ్ఞాపకార్థం చేపట్టనున్న టాలెంట్ టెస్ట్ లో కుందుర్పి మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో తొమ్మిది, పదొ౦తరగతిలో చదువుతున్న 700మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరికీ ఇప్పటికే హాల్ టికెట్లు అందించామని, విద్యార్థులందరూ ఉదయం 9:30గంటలకు కుందుర్పి హై స్కూల్ కి చేరుకోవాలన్నారు.

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల నందు జనవరి 26 గణతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం గ్రీన్ కో విండ్ పవర్ కంపెనీ వారు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రీన్ కో విండ్ పవర్ కంపెని అధికారి రవి, సర్పంచ్ రామిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఎస్ఎంసి చైర్మన్ వీరారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.



# ప్రజలకు అండగా ఉంటాను..

## - వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప

రొళ్ల, మేజర్ న్యూస్ : మడకశిర నియోజకవర్గంలో ప్రజలకు, పార్టీకి సేవ చేయడానికి ఎమ్మెల్యేగా అండగా ఉంటాను ప్రజలు తనను ఆశీర్వాదిం చాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప పేర్కొన్నారు. శనివారం రొళ్ల మండలం లోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కవిత విజయ్ రంగేగౌడ్ ను, మల్లిన మడుగు, గుడ్డు గురికి, రత్నగిరి, బీ జీ హళ్లి తదితర గ్రామాలల్లో పర్యటన చేసి స్థానిక వైస్సార్సీపీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీ లను కలిసి ఆశీస్సులు పొందారు. అనంతరం అందర్నీ కలుపుకొని కుల మతాలకు అతీతంగా పనిచేస్తానని వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో హామీ ఇచ్చారు.తనకు నియోజకవర్గంలో సమన్వయ కర్తగా అవకాశం కల్పించారు. దింతో మీరు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తనకు మీ అమూల్య మైన ఓటు ద్వారా ఆశీర్వాదం చేస్తే ఎమ్మెల్యే గా నియోజకవర్గం అభివృద్ధి కి ప్రజలకు సేవచేయడానికి ముందు వరుసలో ఉంటానని తెలియ జేశారు. సీఎం జగన్ మోహన్ రెడ్డిని మరో మారు సీఎంగా చేయడానికి అందరం సైనికులుగా పనిచెస్తామని మీ అందరి సహకారం తనకు అవసరం అన్నారు.అనంతరం మండలాల నాయకులు, కార్యకర్తలు శాలువా కప్పి పూలమాలలతో ఘన స్వాగతంతో సన్మానం చేశారు. మనమందరం సైనికుల్లా మీవేంటే ఉంటూ మిమ్ముల్ని ఎమ్మెల్యే చేస్తూ మరో సారీ జగన్ మోహన్ రెడ్డిని సీఎం గా చేయడానికి పార్టీని బలోపేతం చేయడానికి కష్ట పడి పనిచేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు ఉన్నారు.

# జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

## - బ్లూ మూన్ గ్రూప్ సంస్థల అధినేత శివశంకర్



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : జనసేన పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని కదిరి బ్లూ మూన్ గ్రూప్ సంస్థల అధినేత మంచి శివ శంకర్ తెలిపారు. శనివారం ఆయన పుట్టపర్తిలో పర్యటించారు. ఆయనకు నియోజకవర్గ జనసేన నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుముందు పార్టీ అభివృద్ధికి సాయి శక్తుల స్పందిస్తానని కార్యకర్తలకు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాష్ట్ర అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు పలువురు పార్టీలోకి వస్తున్నారన్నారు. వారందరినీ స్వాగతిస్తూ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కదిరి నియోజకవర్గం ఆ పార్టీ ఇంచార్జ్ భైరవ ప్రసాద్, పుట్టపర్తి నియోజకవర్గ నాయకులు డాక్టర్ తిరుపతేంద్ర, అబ్దుల్ రాము, ఆంజనేయులు, మండల అధ్యక్షుడు పెద్దన్న, మహేష్, మారుతి, వెంకటేష్ పుట్టపర్తి జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యంతర భృతి ప్రకటన ఎప్పుడు.?

## - ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్‌కి 12వ పిఆర్సికి సంబంధించి 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి ఐదు సంవత్సరాలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతభత్యాలను పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని, అందుకోసం ప్రభుత్వం పిఆర్‌సి కమిటీని నియమించి ఆరు నెలలు కావస్తున్న ఇప్పటివరకు తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించలేదని తెలిపారు. పిఆర్‌సి కమిటీ నివేదిక ఆలస్యమవుతున్న దరిమెలా ప్రభుత్వం వెంటనే 30శాతం మధ్యంతర భృతి ప్రకటనచేసి ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే 11వ పిఆర్సి రివర్స్ పిఆర్సిగా ఉద్యో గులకు పీడకలలా మిగిలిపోయిన దరిమిలా ఎన్నికల సమీపిస్తున్న వేళ ప్రభుత్వంలో భాగస్వాములై ప్రభు త్వ పథకాలను పక్కా గా అమలు పరుస్తున్న ఉద్యోగులకు ఊరటనిచ్చి మేలు చేసే నిర్ణ యాలు ప్రభుత్వం తీసుకోవాలని కోరారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న 11వ పిఆర్సీ బకాయిలు, డిఏ బకాయిలు, ఏపీ జిఎల్ఐ ,పీఎఫ్ లోన్ల బకాయిలు, సరెండర్ లీవ్ బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడిద్దాం

## - జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్

మడకశిర మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీని ఓ పక్క బలోపేతం చేసుకుంటూనే రాష్ట్రాల్లోపార్టీనిఅధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్క కార్యకర్త కార్యోన్ముకులు కావాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ,మాజీశాసనసభ్యులుసుధాకర్ పార్టీ శ్రేణులకు పిలుపుని చ్చారు.త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికల పోరును దృష్టిలో ఉంచుకొని శనివారం పట్టణంలోని శ్రీ నీలకంఠ శీతల గిడ్డంగి ఆవరణంలో మడకశిర నగర పంచాయతీ పరిధిలోని పార్టీ శ్రేణులతో పార్టీ భవిష్యత్తు ప్రణాళికల పై ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో జగన్ సర్కార్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో విసిగి వేసారిన జనం ప్రజారంజక పాలనందించే ప్రత్యామ్నాయ పార్టీ వైపు చూస్తున్నారనిఆయన పేర్కొన్నారు.ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును ఎండగట్టాల్సిన బాధ్యతా యుతమైన పదవిలో ఉంటున్న ప్రతిపక్ష పార్టీ టిడిపి సైతం ఆదిశగా అడుగులు వేయకపోవడం దారుణం అన్నారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఆంధ్ర రాష్ట్రంలో మరో మారు కాంగ్రెస్ జెండా రెపరెపలాడించి అధికారం లోకి తీసుకురావడం కోసం షర్మిల బస్సు యాత్ర చేపట్టారని ఆయన తెలిపారు. ఈ బస్సు యాత్ర ఆదివారం నాటికి అనంతపురం చేరుకుంటుందని పట్టణంలోని లలితకళా పరిషత్ భవనంలో నిర్వహించే సభకు పార్టీ శ్రేణులు అధికసంఖ్యలో హాజరై విజయవం తం చేయాల్సిన అవసరం మన అందరిపై ఉందన్నారు. ఎన్నికల



వేళ కాంగ్రెస్ పార్టీతో కలిసి వచ్చే వారికందరిని పాత, కొత్త కాపులను కలగలుపుకొని ముందుకు సాగాలని నేతలకు సూచించారు.శాసనసభ పోరులో తొలుత మడకశిర నుండి విజయకేతనం ఎగరవేసి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి బహుమతిగా అందించే దిశలో పార్టీ శ్రేణులు కంకణ బదులు కావాలని హితవు పలికారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ పిరాయించిన వచ్చిన వారిని మాజీ ఎమ్మెల్యే సుధాకర్ సాధరంగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు.సమావేశంలో సీనియర్ నాయకులు గంగుళవాయి పాళ్యం ప్రభాకర్ రెడ్డి,బచ్చలయ్య పాలెం నరసింహమూర్తి, మండల గ్రామీణ కన్వీనర్ మంజునాథ్, గుడిబండ మండల కన్వీనర్ నాగరాజు, భయప్పరెడ్డి, సురంగాల నాగరాజు, మణురు వెంకటేశు, బాబు,తదితరులు పాల్గొన్నారు.

# నూర్‌భాషా దూదేకుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సమ్మతి

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో నూర్ భాషా దూదేకులు ఎదు ర్కొంటున్న సమస్యల శాశ్వత పరిష్కారానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తగు చర్యలు చేపట్టడానికి సమ్మతించి తగు చర్యలు చేపట్టారని, రానున్న ఎన్నికలలో వైకాపాకు దూదేకు లందరూ సహకరిం చాలని శనివారం దూదేకుల సంఘం నాయకులు చిన్న బాలముని స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో నూర్ భాషా దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ ఓ.రసూల్ కోరారు. ఆయన మాట్లాడుతూ దేశవ్యా ప్తంగా గల నూర్ భాషా దూదేకుల కులస్తులు ముస్లిం సాంప్రదాయా లను అనుసరిస్తు న్నారని, సాంకేతిక కార ణాలు, నిరక్షరాస్యత, వలన గ్రామీణ ప్రాంతా లలోని వారు దూదేకు లను ఇండియన్ హిందూ దూదేకులగా నమోదు చేయడం జరిగిందని తద్వారా దూదేకులను బీసీ కేటగిరీ కింద గుర్తిం చడం జరిగిందని, తద్వారా ప్రభుత్వం మైనార్టీల సంక్షేమ అభివృద్ధి కోసం అందించే సంక్షేమ పథ కాలు, రాజకీయ ఆర్థిక ప్రయోజనాలు కోల్పోయే పరిస్థితి నెలకొందన్నారు. ముస్లిం సాంప్రదాయాలను అనుసరించే దూదేకుల ను ముస్లిం మైనార్టీల జాబితాలో చేర్చాలని కోరడం జరిగిందని ఆయన తెలిపారు. తాము ఎదుర్కొం టున్న సమస్యలను బీసీగా నమోదు చేయడం వలన ప్రభుత్వం అంటే ప్రోత్సాహకాల ను కోల్పోతున్న విషయాన్ని గత నెలలో సీఎం జగన్మోహన్ రెడ్డి దృష్టికి



తేవడం జరిగిందని సావధానంగా ఆలకించిన ఆయన తమ సమస్యల పరి ష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశా రని, సమస్యలు పరి ష్కారం త్వరలోనే పూర్తి అవుతుందని రసూల్ తెలిపారు. గతంలో ప్రభుత్వం అందించే శారీ తోఫా దూదేకులకు 50వేల రూపాయలు అందించే వారిని ఆ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తేగా లక్ష రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం గత ప్రభుత్వాల దృష్టికి తెచ్చిన తగు చర్యలు చేపట్టలేదని అడిగిన తక్షణమే తమ సమస్యలు పరిష్క రించిన జగన్మోహన్ రెడ్డికి రానున్న ఎన్నికలలో దూదేకులు అందరూ ఐక్యంగా సాయం చేయాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నిస్సార అహమ్మద్, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి..

## - ఆర్జేడీ యం. వెంకట కృష్ణారెడ్డికి వైఎస్ఆర్ టిఎఫ్ విజ్ఞప్తి..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిం చాలని వైయస్సార్ కడప ఆర్జేడీ యం. వెంకట కృష్ణారెడ్డిని ఉపాధ్యాయ సంఘాల నాయకు లు కోరారు. శుక్రవారం ఆర్జెడిని ఆయన కార్యాలయం లో ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకుడు, రాష్ట్ర అధికార ప్రతినిధి కె. ఓబుళపతి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు హెచ్. గిరిధర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చల్లా ప్రసాద్ రెడ్డి, హేమ సుందర్ రెడ్డి తదితరులు మర్యాద పూర్వకం గా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, పిజిటి , టిజిటి ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కారించారు . మరియు ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించారు. ఉపాధ్యాయులు సర్వీస్ మ్యాటర్ అన్ని సకాలంలో పూర్తి చేయాలని కోరారు. కడప రీజనల్ పరిది లోని 8 జిల్లాలు డిఇఓ లకు సూచనలు సలహాలు ఇవ్వాలని వినతి పత్రం సమర్పించారు. ఆర్జేడీ సానుకూలంగా స్పందించారని వైయస్ఆర్‌టిఎఫ్ నాయకులు నాయకులు తెలిపారు.



# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కదిరి టౌన్, మేజర్ న్యూస్ :మూర్తిపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ లో మైంటె నెన్స్ పనుల కారణంగా ఆదివారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం వరకు విద్యుత్ సరఫరాలో అంత రాయం ఉంటుందని ఏడి షాజహాన్ తెలిపారు. కదిరి మండలంలోని విద్యుత్ వినియోగ దారులకు, రైతులకు ఈ విషయాన్ని గమ నించాలని కోరారు. కె. బత్తలపల్లి, ముత్యాలు చెరువు,కే. యన్ . పాలెం, గొల్లల చెరువు, వరిగిరెడ్డిపల్లి, ఏం. కొత్తపల్లి, నల్లగుట్ట తండా, కట్టెలతాండ, అల్లిపూర్ తాండ, చిగు రుమాను తండా, చౌటి తండా, పార్థసారధి కాలనీ మగ్గాల క్వార్టర్స్, ఆర్డిఓ ఆఫీస్, డిఎస్పి కార్యాలయం ,జగనన్న కాలనీ ఏరియాలలో విద్యుత్ సరఫరాలో అంత రాయం ఉంటుంద న్నారు. వ్యవసాయ రైతులకు నేడు మాత్రం ఉదయం 3 గంటల నుండి 8 గంటల వరకు విద్యుత్ ఉంటుందనీ, అందరూ సహకరించాలని కోరారు.

# ఎస్ఐ సత్యనారాయణ సేవలు ప్రశంసనీయం..

అనంతపురం రూరల్ మేజర్‌న్యూస్ : కూడేరు ఎస్ ఐ.సత్యన్నారాయణ సేవలు ప్రశంసనీయం అని విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న కొనియాడారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ పోలీసు అధికారిగా జిల్లా కలెక్టర్ గౌతమి జిల్లా ఎస్పీ హన్నురాజన్ చేతుల మీదుగ అవార్డు అందచేయడం చాలా హర్షించదగ్గ విషయమన్నారు ఎస్ఐ సత్యనా రాయణ లాంటి పోలీసు అధికారి అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలా నికి రావడం ఛాల అదృష్టం మన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ దళిత సంఘాల నాయకులు వీహెచ్పీ ఎస్ నాయకులు సిద్ధప్ప, జగన్నాథ్ ఆంజనేయులు, విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు చోళసంద్రం శ్రీరాములు, రామాంజనేయులు పాల్గొన్నారు.

# 1200మంది విద్యార్థులకు టీ షర్ట్‌లు పంపిణీ

**-మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల అభివృద్ధికి సహకరిస్తా**
**-పూర్వ విద్యార్థి నటరాజ్**





**లేపాక్షి మేజర్ న్యూస్:-** లేపాక్షి వెనుకబడిన వర్గాల మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో 5 నుండి 12 వ తరగతి వరకు చదువుతున్న 1200 మంది విద్యార్థులకు పూర్వ విద్యార్థి నటరాజ్ టీ షర్ట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రిన్సిపాల్ ప్రసాద్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో చదువుకున్న ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదిగి దేశ విదేశాల్లో ప్రభుత్వ ప్రైవేట్ సెక్టార్లలో వివిధ ఉద్యోగాల్లో పనిచేస్తున్నారని వారు తాము చదువుకున్న పాఠశాలకు అవసరమైన అభివృద్ధి పనులను చేయాలని ఆయన కోరారు. సత్యసాయి జిల్లా పెడబల్లి గ్రామంలో ప్రకాష్ శాంతమ్మ దంపతుల కుమారుడు నటరాజ్ పేద కుటుంబంలో జన్మించి తను బాల్యం నుండి అనేక కష్టాలను ఎదుర్కొని గురుకుల పాఠశాలలో విద్యనభ్యసించి అనేక మందికి ఉద్యోగ మార్గదర్శాన్ని చూపే రాజ్ ఇన్ఫర్మేటీకా సాఫ్ట్వేర్ ట్రైనింగ్ సెంటర్ ను నడుపుతూ అనేకమంది యువతకు ఆదర్శంగా నిలిచాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం 1994- 99 విద్యా సంవత్సరంలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరగనుందన్నారు. ఈ నేపథ్యంలో శనివారం నాడు 1200 మంది విద్యార్థులకు దాదాపు రెండున్నర లక్ష వేయం తో నాణ్యత కలిగిన టీ షర్ట్ లను పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ 1999 విద్య సంవత్సరంలో పదవ తరగతి గురుకుల పాఠశాలలో పూర్తి చేశానన్నారు. తాను బెంగళూరు నగరంలో కొంతకాలం సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పనిచేసి ప్రస్తుతం రాజ్ ఇన్ఫర్మేటీకా పేరుతో సాఫ్ట్వేర్ ట్రైనింగ్ సెంటర్ ను నడుపుతున్నానన్నారు. ఈ శిక్షణ తరగతులకు డిగ్రీ పూర్తి చేసి తమ విద్యాసంస్థలో శిక్షణ పొందిన వారిలో అధిక శాతం సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా ఎంపికయ్యారని పేర్కొన్నారు. తాను చదువు కున్న పాఠశాలకు తన వంతు సహాయ సహకారాలు అందించాలని భావించి విద్యార్థులందరికీ దుస్తులను అందజేయడం జరిగిందన్నారు. అంతేగాక భవిష్యత్తులో పాఠశాలకు అవసరమైన అభివృద్ధి పనులను తనవంతుగా చేస్తానని ఆయన పేర్కొన్నారు. తనకు చదువు చెప్పిన తన గురువులను మననం చేసుకున్నారు. ఈ పాఠశాలలో చదవడం వల్లనే తాను ఉన్నత స్థాయికి ఎదిగానని పేర్కొన్నారు. తన జీవితాంతం పాఠశాలను మరువలేనని నటరాజ్ పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలను అందజేస్తానని ఉపాధ్యాయులకు తెలిపారు. ఈ దుస్తుల పంపిణీ కార్యక్రమంలో ఆయన భార్య రోహిణి కుమార్తె ఆద్య, కుటుంబ సభ్యులు సుమ రాజశేఖర్ ఈశ్వరప్ప నాగేంద్రబాబు, వైస్ ప్రిన్సిపల్ సుందర్ రాజ్, విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు రామగిరిలో జయహో బీసీ మహాసభ

**-జయప్రదం చేయండి... హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య**



**రామగిరి మేజర్ న్యూస్:** నేడు రామగిరిలో జరగబోయే జయహో బీసీ మహాసభను జయప్రదం చేయాలని హిందూపురం పార్లమెంటరీ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అచ్చం నాయుడు, రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడు కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు శ్రీ సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గం ఇంచార్జ్ పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు రామగిరిలో జయహో బిసి సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, కావున మండలంలోని అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, మాజీ ఎంపీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు ,మాజీ సర్పంచులు ,ముఖ్యంగా బీసీ సోదర సోదరీమణులు మండలంలోని నాయకులు కార్యకర్తలు ముఖ్యంగా బీసీ విభాగాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జయహో బీసీ మహాసభను విజయవంతం చేయాలని సత్యసాయి జిల్లా హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది మారుతి ప్రసాద్, యూనిట్ ఇన్చార్జ్ ముప్పాల శివకుమార్, రాప్తాడు బిసి సెల్ అధ్యక్షుడు చిత్తరంజన్, కుంటిమద్ది బాలాజీ , టిడిపి శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎలక్ట్రీషియన్ డే వేడుకలు



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలో కృష్ణాపురం జీరో రోడ్డులో కార్యాలయం నందు తాడపత్రి ఎలక్ట్రీషన్ మరియు ప్లంబర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రీషన్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణంలో ఉన్న ఎల్ఐసి మేనేజర్ రంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ నిరంతరం ప్రమాదకరంగా వృత్తి నిర్వహిస్తుంటారని ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబాలు వీధిన పడకుండా ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ సౌకర్యం చేసుకోవాలని వివరించారు. అనంతరం అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో ప్రమాదంలో మృతి చెందిన షేక్ బైబుసా కుటుంబానికి15వేలు, జయచంద్రకు 5 వందల రూపాయలు, దాదా పీర్ కు3 వేల రూపాయలు అసోసియేషన్ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు. కే రవిశంకర్. ఉపాధ్యక్షులు టింకర్ హుస్సేన్ భాష .జాయింట్ సెక్రెటరీ దాదు, అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సి బాబా,గౌరవ సలహా గారు సుబ్రహ్మణ్యం, కమిటీ మెంబర్స్ రంగనాథ బాబు,శ్రీధర్,అల్లా బకాస్,నాయబ్ రసూల్, నూర్ భాషా,జాఫర్, అశోక్,లోకేష్, జయచంద్ర, మరియు అనంతపురం జిల్లా భవన నిర్మాణం కార్మిక సంఘాల అధ్యక్షులు మైదుకూరు ఆంజనేయులు పాల్గొన్నారు.

## వసతి గృహ విద్యార్థినులకు
# కెరీర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**నగరంలోని ఆదిమూర్తి నగర్ లో ఉన్న బిసి, సాంఘిక సంక్షేమ ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ వసతి గృహ ల్లో పదవ తరగతి, ఇంట ర్మీడియట్ విద్యార్థినిలకు కెరీర్ ప్లానింగ్ పై శనివారం సాయంత్రం అవ గాహన సదస్సు నిర్వ హిం చారు. ముఖ్య అతిథులుగా డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీ సర్ ఏ. కళ్యాణి, జిల్లా వెనుక బడిన తరగతులు సంక్షేమ అధికారి ఖుష్బు కొఠారి , సోషల్ వెల్ఫేర్ జాయింట్ డైరెక్టర్ మధు సూదన్, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సుభాషిని, వసతి గృహ సంక్షేమధికారులు మాధవి, వసంత కుమారి, అనిత, జూనియర్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థినిలు పదవ తరగతి, ఇంటర్మీడియట్ పూర్తి అయిన తర్వాత ఏ కోర్సులు చదివితే ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉంటాయని అంశాలపై నిశితంగా వివరించారు. ఈ అవగాహనా కార్యక్రమం తమకు ఎంతగానో ఉపయోగపడిందని విద్యార్థినులందరు కృతజ్ఞతలు తెలియచేశారు.

## ఎలక్ట్రీషియన్ డే సందర్భంగా
# రోగులకు బ్రెడ్డు, పండ్లు పంపిణీ



**కనేకల్, మేజర్ న్యూస్ :** ఎలక్ట్రీషన్ డే సందర్భంగా కనేకల్ ఎలక్ట్రీషన్లు స్థానిక ఉరవకొండ రోడ్డు నుండి ప్రధాన వీధుల గుండా దిగవగేరు వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఖలందర్ మాట్లాడుతూ ఎలక్ట్రీషన్ డే సందర్భంగా అందరూ కలిసి సంబరాలు జరుపుకోవడం జరిగిందన్నారు. ఎలక్ట్రీషన్ అంటేనే నిజాయితీగా ఉంటూ సమాజంలో ఒక గౌరవ మర్యాదలు కలిగి ఉండాలన్నారు. ఎలక్ట్రీషన్లకు సమస్య వచ్చినప్పుడు సంఘం దృష్టికి తెచ్చినతో దాని పరిష్కారము దిశగా ముందుకు పోతామన్నారు. గొడవలకు కొట్లాటలకు పోకుండా ఎలక్ట్రీషన్ లందరూ సమాజ సేవ కొరకు ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రీషన్ సంఘం అధ్యక్షులు కలందర్, గౌరవ అధ్యక్షులు తిమ్మప్ప, గౌరవ సలహాదారుడు నాగిరెడ్డిపల్లి ప్రసాద్, ఉపాధ్యక్షులు రామాంజనేయులు, సెక్రెటరీ నాగరాజు, కోశాధికారి కొలిమి హుసేన్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# విద్యాసదస్సును విజయవంతం చేయండి

**- ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నరసింహులు**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల మనుగడ, బలోపేతంపై నేడు జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ కళాశాల నిర్వహించనున్న విద్యా సదస్సును జయప్రదం చేయాలని ఏపీటీ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నరసింహులు పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని ఉపాధ్యాయ భవన్లో ఎపిటిఎఫ్ అనంతపురం జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి జి. నరసింహులు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగిస్తూ ప్రస్తుతం విద్యారంగంలో అనేక మార్పులు చోటు చేసుకోవడం వల్ల ప్రభుత్వ పాఠశాలల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలను కాపాడు కోవడం వాటిని బలోపేతం చేసుకోవడం ఉపాధ్యాయుల మీద ఉన్న ప్రథమ కర్తవ్యం ప్రభుత్వ పాఠశాలలు లేకపోతే బడుగు బలహీన వర్గాల పిల్లలకు విద్య అందని ద్రాక్ష పళ్ళలా తయారవుతుందన్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు అనంత వెంకటరామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ గిరిజమ్మ, ఏడిసిసి బ్యాంక్ చైర్పర్సన్ కుమారి లిఖిత, ప్రత్యేక అతిథులుగా ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల, జిల్లా విద్యాశాఖ అధికారి నాగరాజు, ఉప విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు, విచ్చేయనున్నారన్నారు. ఈ విద్యా సదస్సుకు జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు భారీ ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఎన్. రఘురామిరెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు డి. ప్రభాకర్,జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సిరాజుద్దీన్ ,అసోసియేట్ కార్యదర్శి బి. హనుమప్ప,సబ్ కమిటీ సభ్యులు డేనియల్, నాగరాజు, గాయత్రీ, బొమ్మయ్య, భాస్కర్,సతీష్, సుభద్ర, రాష్ట్ర కౌన్సెలర్లు సర్దార్ వలి,చెన్నకేశవులు, సుజాత, సంగప్ప, బాల రామ్మోహన్, సుంకప్ప, తదితరులు పాల్గొన్నారు.

## 4 రోజుల పాటు మంచినీటి సరఫరా నిలిపివేత

### – మున్సిపల్ కమీషనర్ శ్రీహరిబాబు

కదిరి, మేజర్‌న్యూస్ : పార్నపల్లి రిజర్వాయర్ నుంచి కదిరి పట్టణానికి సరఫరా అవుతుండగా, ఈ నెల 28 నుంచి 31వ తేదీ వరకు మంచినీటి సరఫరా నిలిపివేస్తున్న ట్లు మున్సిపల్ కమీషనర్ శ్రీహరిబాబు తెలిపారు. ముదిగుబ్బ సమీపంలోని ఎన్ఎస్‌పీ కొట్టాల వద్ద జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతున్నాయని, పైప్ లైన్ మార్చే పనులు జరుగుతున్నాయని, పూర్తిగా రోడ్డుకు పైపులైన్ మార్చాల్సిరావడం కారణంగా పట్టణానికి నాలుగు రోజుల నీటిసరఫరాను నిలిపివేయాల్సి వస్తోందని, ఈ విషయాన్ని పట్టణ ప్రజలు గమనించి, సహకరించాలని కమిషనర్ కోరారు.

## తాగునీటి సమస్య తీర్చాలని మహిళలు నిరసన



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గౌనుపల్లి గ్రామంలో శనివారం గ్రామానికి చెందిన మహిళలు ఖాళీ బిందెలతో కదిరి హిందూపురం రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశా రు. గత కొన్ని రోజులుగా ఆ గ్రామంలో తాగునీటి సమస్య ఉందన్నారు. ఇటీవల కాలంలో నాలుగు వరుసల రహ దారి, నిర్మాణంలో భాగంగా తాగునీటికి సంబం ధించిన, విద్యు త్ మోటర్లు, మరమ్మ తులకు నోచుకున్నా యని, తద్వారా సమ స్య ఏర్పడిందని ఆవేద న వ్యక్తం చేశారు. ఈ సమస్యపై అధికారుల కు, ప్రజా ప్రతినిధులకు తెలిపిన పట్టించు కోలేదని వాపోయారు. ప్రతిరోజు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందు లు ఎదుర్కొం టున్నా మని, తమ సమస్య తీర్చే వరకు, రోడ్డుపై బైఠా యించి కాళీ బిందె లతో నిరసన చేపట్టా రు. మెయిన్ రహదా రిపై అంతరాయం ఏర్పడడంతో వచ్చి, పోయే వాహనదారు లకు ఇబ్బంది తలెత్తడంతో సంబంధిత అధికారులు మీ సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం నిరసన విరమించారు.

## ఉపాధి హామీ సిబ్బందికి ఉత్తమ ప్రశంసా అవార్డులు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, పిడి విజయేంద్ర ప్రసాద్ చేతులు మీదుగా నల్లచెరువు మండల ఊపాది హామీలో విధులు నిర్వర్తించే టీ.ఏ గంగాధర్, కంప్యూటర్ ఆపరేటర్ విరారెడ్డిలు ప్రసాం శా పత్రాలు అందుకొన్నారు. వారినీ ఎంపిడిఓ శకుం తల, ఏపివో మంజుల అభినం దించారు. అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ విధులు పట్ల బాధ్యతగా మెలిగి అధికారులు సూచిం చిన నియమాలను పాటిస్తూ, ప్రజల మన్న నలు పొంది తమ విదు లను సక్రమంగా నిర్వహించినందుకు గాను ఈ గుర్తింపు దక్కిందని మరింత బాధ్యతగా విధులు నిర్వహించి ప్రజలికి సేవలు అందిస్తా మన్నారు.

## విద్యుత్ షాక్‌కు గురై మహిళ మృతి



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని ఎర్రవంకపల్లి తండాకు చెందిన వడిత్య నారాయణమ్మ (45) విద్యుత్ షాక్ గురై మృతి చెందినట్లు గ్రామస్తులు, బంధు వులు తెలిపారు. శనివారం ఉదయం నారాయణమ్మ ఇంటి వద్ద నీళ్లు పట్టుకో వడానికి మోటార్ ఆన్ చేసి నీళ్ళు పట్టుకుం టుం డగా వైరు తెగిప డిన గమనించక పోవడం, ఆపై విద్యుత్ షాక్ గురైంది. విషయాన్ని గమనిం చిన భర్త బాలాజీ నాయక్, గ్రామస్తులు విద్యుత్ షాక్ గురైన నారాయణమ్మను హుటా హుటిన 108 వాహనం లో కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ నియామకపత్రం అందజేత

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పంతులచెరువులో వివిధ కారణాల వలన ఖాళీ ఏర్పడిన ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టు కు బాలకృష్ణారెడ్డిని నియ మించారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎం పీపీ రమణా రెడ్డి, ఎంపిడిఓ శకుంత ల, ఎపియం మంజుల చేతు లమీదుగా నియామక పత్రాన్ని అందించారు. ప్రభుత్వ నియమాలును అను సరిస్తూ వృత్తి పరంగా మంచి పేరు తెచ్చు కోవాలన్నారు.జేఈ మద్దయ్య, వైస్‌ఎంపీపీ నారాయణ స్వామి, ఎంపీటీసీలు మాధవీ లత, సుజాతమ్మ, సర్పంచ్ స్వర్ణలత, వైసీపీ నాయకులు రమణా రెడ్డి. పాల్గొన్నారు.



## నల్లచెరువు మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నల్లచెరువు, మేజర్ న్యూస్ : నల్లచెరువు మండల ప్రజాపరిషత్ కార్యా లయంలో ఎంపిడిఓ శకుంతల నేతృత్వంలో శనివారం ఎంపీపీ రమణా రెడ్డి అధ్య క్షతన మండల సర్వ సమావేశం నిర్వహిం చారు. ముఖ్య అతిథి గా కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యేకు ఎంపీపీ రమణా రెడ్డి, మండల కన్వీనర్ హైదర్వలి, సింగల్ విండో ప్రెసిడెం ట్ జయ చంద్రారెడ్డి, సర్పంచ్ పంచరత్నమ్మలు పూల మాలలు వేసి ఘనంగా స్వాగ తం పలికారు. కార్యాల యంలోకి విచ్చేయగానే ఎంపిడిఓ శకుంతల ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందిం చారు. అన్ని శాఖలు అధికా రులు విచ్చేసి ప్రభుత్వ పథకాలు తీరును వివరించారు.నల్లచెరువు మేజర్ సర్పంచ్ పంచరత్నమ్మ బస్టాండ్ కూడలిలో గల ప్రభు త్వ స్థలంలో టాయి లెట్ నిర్మాణం కొరకు ఎంఎల్ఏ దృష్టికి తీసుకెళ్లగా అయన సానుకూలంగా స్పంది స్తూ నిర్మాణ పనులు ను మొదలుపెట్టాలని ఆదేశించారు.సర్పంచ్ పంచ రత్నమ్మ కృతజ్ఞ తలు తెలిపారు. ఎంపీపీ రమణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కాలంలో జరిగిన అభి వృద్ధిని అందుకు సహ కరించిన కదిరి శాసన సభ్యులకు తోటి ప్రజా ప్రతినిదులుకు దన్యవా దాలు తెలిపారు. ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర అభివృద్దే ధ్యే యంగా పాలన కొనసా గించారని చదువుకు పేదరికం అడ్డు కాకూడదు అనే గొప్ప నిర్ణయంతో బడికి పంపే ప్రతి తల్లికి అమ్మ ఒడి, మహిళలు తోదు గా అసారా, రైతులకు పెట్టుబడి సాయం, జగనన్న తోడు, బడుగు బలహీన ర్గాలకు ఆర్థిక భరోసా, వాలంటీర్ వ్యవస్థ, సచివాయల%శీ% ద్వారా ఉద్యోగ కల్పన, మండల వ్యాప్తంగా రోడ్ల నిర్మాణం.అనేక అభివృద్ధి కార్యక్రమా లు చేపట్టిన ఘనత మన ప్రభుత్వందని అబివృద్ధికి సహక రించిన ప్రభుత్వాధికారులు, ప్రజా ప్రతిని ధులుకు, పార్టీ కుటుంబ సభ్యులు దన్యవాదాలు తెలిపారు. ఎంపిడిఓ శకుం తల మాట్లాడుతూ గడిచిన 5 సంవత్స రాలు కాలంలో అబివృద్ధికి మారు పేరుగా కదిరి శాసన సభ్యులు డాక్టర్ పీవీ సిద్దారెడ్డి నిలిచారని, ఓపిక, సమన్వయంతో అభివృద్ధి వైపు అడు గులు వేశారన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు నారాయణ స్వామి, రామలక్ష్మమ్మ, ఎంపీటిసి లు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

## కబడ్డీ,వాలీబాల్ పోటీలో అగళి టీం విన్నర్స్



అగళి మేజర్ న్యూస్:మడకశిర నియోజకవర్గం స్థాయి ఆడదాం ఆంధ్ర క్రీడా పోటీలో అగళి గ్రామానికి చెందిన కబడ్డీ, మరియు వాలీబాల్ పోటీలలో విజయం సాధించినట్లు పిఈటి నారాయణ స్వామి తెలిపారు. మడకశిర గవర్నమెంట్ జూనియర్ కాలేజీ మైదానంలో శనివారం జరిగిన కబడ్డీ పోటీలోఅగళి టీం, మడకశిర టీం తో ఫైనల్ మ్యాచ్ లో పోటీ పడగా 48,10 స్కోర్ తో అగలి కబడ్డీ జట్టు విజయం సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా వాలీబా ల్ పోటీలో అగళి జట్టు ఫైనల్ మ్యాచ్ లో అమరాపురం జట్టుతో తలపడగా 2,0 పాయింట్లతో అగళి వాలీబాల్ జట్టు విజయం సాధించినట్లు పిఈటి నారాయణస్వామి తెలిపారు. గెలుపొందిన అగళి కబడ్డీ టీం కు మెడల్స్, షీల్డ్ మెమొంటో తో పాటు రూ.35000 ప్రైజ్ మనీ గెలుచుకున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగాఅగళి వాలీబాల్ జట్టుకు కూడా షీల్డ్ మెమొంట్, మెడల్స్ తోపాటు ప్రైజ్ మనీ 35 వేల రూపాయలు గెలుచుకున్నట్లు పి ఈ టి తెలిపారు. గెలుపొందిన జట్లు ఈనెల 31వ తేదీ జిల్లాస్థాయి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లాలో పాల్గొనవలసి ఉంటుందని ఆయన తెలిపారు.

## ప్రజా సంకల్పయాత్ర ముగింపు సభకు తరలిన వైకాపా శ్రేణులు

నల్లమాడ,మేజర్ న్యూస్ : పుట్టపర్తి నియోజకవర్గ శాసనసభ్యుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో గతవారం రోజులుగా నిర్వహిం చిన పాదయాత్ర ముగింపు సభకు నల్లమాడ మండలం నుంచి ఆ పార్టీ శ్రేణులు ఉత్సాహంగా వివిధ వాహనాలలో తరలి వెళ్లారు. 193 చెరువులకు నీళ్లు నింపడం కోసం కాలువల ద్వారా పుట్టపర్తి నియోజ కవర్గ ఆరు మండలాల్లో బీడు భూముల్లో పాడి పంటలతో రైతన్నలు బాగుండాలన్న సంక ల్పముతో ఈ పాదయాత్ర నిర్వ హించి, ఈ బృహత్వ మైన కార్యక్రమానికి నియోజకవర్గంలోనే వెంగళమ్మ చెర్లోపల్లి వద్ద నిర్వహించిన భారీ బహిరంగ సభకు తరలి వెళ్లారు. తలలు వెళ్లిన వారిలో జడ్పి టిసి సభ్యులు రామ చంద్రారెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పోర కల రమణ, వెంక టరెడ్డి, వెంకటేశులు, బి. నాగరాజు, రాగినేని నాగరాజు నాయుడు, వెంకటశివ నాయుడు, బి.నారాయణ స్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అసాది గంగిశెట్టి, ఉత్త ప్ప, అన్ని గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు.

## జూదరులు అరెస్ట్

అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని కసాపురం గ్రామ పొలిమేరలో శనివారం పేకాట ఆడుతున్న 8 మంది పేకాట రాయులను ఎస్సై లావణ్య సిబ్బందితో వెళ్లి అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.2200 నగదును స్వాధీనం పరుచుకున్నారు. కేసు నమోదు చేసి త్వరలో వీరిని కోర్టుకు హాజరు పరుస్తామని ఎస్సై లావణ్య తెలిపారు.

## మద్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : ఎస్పీ మాధవరెడ్డి ఆదేశాల మేరకు అక్రమంగా ఇతర రాష్ట్రాల నుండి మద్యం రవాణా చేస్తున్న వారిపై సబ్ అధికారులు అడ్డుకట్ట వేస్తున్నారు. ఇందులో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలో శనివారం నిర్వహించిన దాడులలో పుట్టపర్తి సేబ్ స్టేషన్ పరిధి లో రెండు ఎన్డీపిఎల్ కేసులు నమోదు చేసి 300 కర్ణాటక మద్యం పాకెట్స్, ఒక ద్విచరవాహనం ను స్వాధీనపరుచుకున్నారు. ధర్మవరం సెబ్ స్టేషన్ పరిధిలో ఒక ఎన్‌డిపిఎల్ కేసు నమోదు చేసి 14 కర్ణాటక మద్యం పాకెట్స్ స్వాధీనపరుచుకున్నారు. సి.కే.పల్లి సెబ్ స్టేషన్ పరిధిలో ఒక ఎన్‌డి పిఎల్ కేసు నమోదు చేసి 12 కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనపరుచుకున్నారు. కదిరి సెబ్ స్టేషన్ పరిధిలో ఒక ఎన్‌డిపిఎల్ కేసు నమోదు చేసి 10 కర్ణాటక మద్యం పాకెట్స్ స్వాధీనపరుచుకున్నారు. పెనుకొండ స్టేషన్ పరిధి లో రెండు ఎన్ డి పి ఎల్ కేసులు నమోదు చేసి 40 కర్ణాటక మద్యం స్వాధీనపరుచుకున్నారు. మడకశిర సెబ్ స్టేషన్ పరిధి లో రెండు ఎన్డీపిఎల్ కేసులు నమోదు చేసి 53 కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనపరు చుకున్నారు. వీరిని సంబంధిత పోలీస్ స్టేషన్ లకు అప్పగించారు.

## ఘనంగా స్పేస్ కళాశాల 20వ వార్షికోత్సవం

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణ సమీపంలోని కుమ్మర వాండ్లపల్లిలో ఉన్న స్పేస్ కళాశాల 20వ వార్షికో త్సవం సందర్భంగా వేడుకలను అడ్వైజర్ ఎమ్మెస్ ప్రశాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 20 సంవత్సరాల కాలంలో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత ఉద్యోగాలు పొందడం స్పేస్ కళాశాల గొప్ప చరిత్రగా నిలిచినట్లు తెలిపారు. ఈ వేడుకలలో అమడగూ రు మండల శ్రీ మాతృ శ్రీ వృద్ధా శ్రమం నిర్వాహకురాలు అరుణ జ్యోతి అరుణ జ్యోతికి సన్మన కార్యక్రమం నిర్వహించారు. అలాగే ఆశ్రమానికి నిత్యావసర సరుకులు, ఒక రైస్ ప్యకిట్, బిపి మిషన్,షుగర్ మిషన్ అందజేయడం జరిగింది. సందర్భంగా అని స్పేస్ కళాశాల విస్తరణకు కృషిచేసిన దివంగత సరితా ప్రశాంత్ ను స్మరించు కుంటూ వార్షికోత్సవ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమా లలతో ఘన నివాళి అర్పించారు. ఆశ్రమ నిర్వాహకులు అరుణ జ్యోతి మాట్లాడు తూ వారికి వారి కుటుంబస భ్యులకు ఆ దేవుడి అషిశులు ఎల్లవేళల ఉండాలని, ఆశ్రమం తరుపున వృద్ధుల తరుపున మనసు పూర్తిగా కోరుకుంటూ ధన్యావాదాలు తెలుపుతున్నాం. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.







# లేపాక్షి శిల్పకళా సంపద, తైలవర్ణ చిత్రాలు అమోఘం

**– హైకోర్టు న్యాయమూర్తి మన్మధరావు**

**లేపాక్షి మేజర్ న్యూస్:** లేపాక్షి ఆలయ శిల్పకళా సంపద, తైలవర్ణ చిత్రాలు అమోఘం అద్భుతం హైకోర్టు న్యాయమూర్తి మన్మధ రావు వెల్లడి. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి శ్రీ వీరభద్ర దుర్గా పాపనా శేశ్వర స్వామి ఆలయాన్ని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి మన్మధరావు శనివారం సందర్శించారు. న్యాయమూర్తి దంపతులకు సబ్ కలెక్టర్ అపూర్వ భారత్, హిందూపురం ఎడిజే శైలజ, జూనియర్ సివిల్ జడ్జిలో రాజ్యలక్ష్మి,డీఎస్పీ కంజక్షన్లు,ఏపీ టూరిజం గెస్ట్ హౌస్ లో పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. అనంతరం లేపాక్షి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్,ఈవో నరసింహమూర్తి, ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీ నరసింహ శర్మ పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం లేపాక్షి ఆలయ చరిత్రను న్యాయమూర్తి దంపతులకు వివరించారు. ఏడు పడగల నాగేంద్రు డు, అసంపూర్తి కళ్యాణమండపం,లత మండపం, నాట్య మండపంలోని శిల్పాలు, తైలవరణ చిత్రాల, వేలాడే స్తంభం చరిత్రను వారికి వివరించారు. అనం తరం వీరభద్ర స్వామికి దుర్గాదేవికి న్యాయమూర్తి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మర్యాదలతో హైకోర్టు న్యాయ మూర్తి దంపతులకు ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్, కార్యనిర్వహణ అధికారి నరసింహమూర్తి శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. నందిని, నంది చిత్రపటాన్ని వారికి బహుకరించారు. అనంతరం ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఏకశిలా నంది విగ్రహాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం రూరల్ సి ఐ వేణుగోపాల్, తాసిల్దార్ కాటమ్ బాబు, రెవిన్యూ పోలీస్ ,సిబ్బంది తదితరులు ఉన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 6301107116

## లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్‌ను సన్మానించిన వైసీపీ నాయకులు

లేపాక్షి, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన లేపాక్షి గ్రామంలో వెలసిన ప్రసిద్ధి గాంచిన శ్రీ దుర్గా వీరభద్ర స్వామి దేవాలయానికి నూతనంగా ఎన్నికైన దేవాలయ కమిటీ చైర్మన్ కరణ రమానందన్ ను శనివారం ఆయన స్వగృహంలో లేపాక్షి మండలం వైసీపీ నాయ కులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భం



గా చైర్మన్ రమానందన్ మాట్లాడుతూ లేపాక్షి మండలం లోని నాయకులు, కార్యకర్తలు నాపై నమ్మకం ఉంచి నాకు ఈ భాద్యతలు ఇచ్చినందుకు జీవితాంతం రుణపడి ఉంటానని, మీ ఆశీస్సులు ఎల్లపుడు ఉండాలని తెలియజేసారు. అదేవిధంగా లేపాక్షి ఆలయం చైర్మన్గా నాకు రావడం పూర్వజన్మ సుకృతమని ,ఆ దేవుని సేవకు నా జీవితం అంకితం అని మీ అందరి అండదండలు ,సహాయ సహకారాలు నాకు ఎల్లప్పుడూ ఉంటే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను దేవాలయానికి, సమాజానికి చేయగలనని ఎల్లప్పుడూ ప్రజలందరూ కులాలకు, పార్టీలకు అతీతంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అంజన్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు రమేష్ రెడ్డి, సత్యసాయి జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యుడు కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, నిసార అహ్మద్, బోర్ల అంజన్ రెడ్డి, ఈడిగ శ్రీనివాసులు, వైసీపీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చర్స్ అసోసియేషన్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన కందికుంట..

కదిరి, మేజర్ న్యూస్ : నోబుల్ టీచర్స్ అసో సియేషన్ క్యాలెండర్, డైరీని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎంఎల్ఏ అభ్యర్థి కందికుంట వెంకటప్ర సాద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఉపాధ్యాయ వర్గానికి విద్యారంగానికి ఈ నూతన సంవత్సరం శుభప్రదం కావాలని ఆయన ఆకాంక్షిం చారు. ఎన్టిఏ రాష్ట్ర ఉపాధ్యక్షు లు చింత నాగరాజు, జిల్లా అధ్యక్షులు ఎర్రగుడి రామాంజులు, ప్రధాన కార్యదర్శి కె నాగ భూషణ, జిల్లా ఉపా ధ్యక్షులు తనకల్లు శంకర, ప్రసాద్, ఉమా మహేశ్వర, రాజశేఖర్, రెబ్బ శ్రీనివాసులు, ఉమాపతి, కాజా, పాల్గొన్నారు.





## చంద్రబాబును పరిటాల శ్రీరామ్..

అనంతపురం మేజర్ న్యూస్ : ఉరవకొండ నియోజకవర్గ కేంద్రంలో జరిగిన రా.. కదలిరా. బహిరంగ సభలో పాల్గొనడానికి విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని బహిరంగ సభ అనంతరం జరిగిన జిల్లా తెదేపా సమావేశంలో గౌరవపూర్వకంగా కలసిన పరిటాల శ్రీరామ్..

## పిసిసి అధ్యక్షురాలు షర్మిల పర్యటన జయప్రదం చేయండి

**– ఏపీ సిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎస్ షానవాజ్**

కదిరి, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల రాష్ట్ర వ్యాప్త పర్యటన భాగంగా నేడు (28న) సాయంత్రం నాలుగు గంటలకు కదిరి రాను న్నారని ఏపీ సి సి రాష్ట్ర ప్రధాన కార్య దర్శి కె.ఎస్. షానవాజ్ తెలిపారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం , పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి పర్యటన చేపట్టి అధికార పార్టీ తప్పిదాలను ఎండగ డుతూ పర్యటించడం జరుగుతుందన్నారు. కదిరి జీవిమాను కూడలిలో వైయస్ షర్మిలమ్మ కు భారీ స్వాగతం పలకడం జరుగుతుందన్నారు. వారితోపాటు సి డబ్ల్యూ సి సభ్యులు రఘువీరారెడ్డి, మాజీ అధ్యక్షులు సాకే శైలజనాథ్, గిడుగు రుద్రరాజు, మాజీ మంత్రి మాజీ ఎమ్మెల్యేలు ఇతర నాయ కులు హాజరుకానున్నారని నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి అంతం చేయాలని పిలుపునిచ్చారు.



# ముగిసిన ఎమ్మెల్యే దుద్దుకుంట పాదయాత్ర..

**పుట్టపర్తి రూరల్, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని 193 చెరువులకు సాగు నీరు అందించే దిశగా శాసనసభ్యుడు దుద్దు కుంట శ్రీధర్ రెడ్డి చేపట్టిన డాక్టర్ వైయస్సార్ రైతు విజయ సంకల్ప పాదయాత్ర ముగిసింది. శనివారం పట్టణంలోని కర్ణాటకనాగేపల్లి నుంచి వీరజిన్నయ్య పల్లి, వెంగళమ్మ చెరువు మీదుగా చెర్లోపల్లికి ఈ పాదయాత్ర చేరుకుం ది. తొమ్మిది రోజులుగా 103 గ్రామాలు మీదుగా 163 కిలోమీటర్లు పాదయాత్ర సాగింది. గత ఎన్నికల సమయంలో నూట 193 చెరువులకు సాగునీరు



అందిస్తామని ఎమ్మెల్యే దుద్దుకుంట హామీ ఇచ్చారు. ప్రస్తుతం 864 కోట్లు నిధులు మంజూరు అయినా యని అందువల్లే తాను పాదయాత్ర ద్వారా రైతులకు తెలియజేస్తారని ఇచ్చిన హామీని నిలబెట్టుకుం టున్నానని ఈ పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రలో నల్లమాడ మండలం లోని నల్లగొండ రిజర్వాయర్ పుట్టపర్తి మండలంలోని గాజులపల్లి రిజర్వాయర్లు స్థాపించడానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల మీదుగా ఈ పాదయాత్ర సాగింది. పాదయాత్రలో ఆయా గ్రామాలలో ఎమ్మెల్యేకి హారతులు పట్టి ఘనంగా స్వాగతం పలికారు. శనివారం చెర్లోపల్లి లో ముగింపు సభలో ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీ నిలబెట్టు కుంటున్నామని ఒక ఏడాది లోపల కాలువ పనులు పూర్తి అవుతా యన్నారు. ముఖ్యమంత్రి జగన్ కూడా గతంలో తాను నల్లమాడ పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఈ నిధులు మంజూరు చేశారన్నారు. అందుకు రైతులు తాను జగన్‌కు కృతజ్ఞతలు తెలుపుతు న్నామన్నారు. తొమ్మిది రోజులుగా పాదయాత్రలో ఆయా గ్రామాల లోనే బస చేసి మొత్తం మీద పాదయాత్ర విజయవంతం చేశారు. ఈ పాదయాత్ర వల్ల ఆ పార్టీలో క్యాడర్ ను మరింత ఉత్సాహపరచ డానికి ఈ పాదయాత్ర దోహదం చేసిందని చెప్పవ చ్చు. పార్టీలో కొంతమేర అసమ్మతి నెలకొన్న దానిని రూపుమాపడానికి కూడా ఇది ఒక అవకాశంగా ఎమ్మెల్యేకి లభించవచ్చని పరిశీలకులు భావిస్తున్నారు.







అనంతపురం జిల్లాలో కియా మోటార్ పరిశ్రమ పెట్టి 12 లక్షల కార్లు ఉత్పత్తి చేశాం. ఇక్కడ తయారైన కార్లు ప్రపంచ వ్యాప్తంగా తిరుగుతున్నాయి. వైసీపీ వారు అమర్ రాజాను తరిమేశారు. మేం రాష్ట్రానికి అనేక పరిశ్రమలు తెచ్చాం. వారు పరిశ్రమలను తరిమేశారు. మళ్లీ ఉద్యోగాలు కావాలా? వద్దా? జాబు కావాలంటే బాబు రావాలి. బాబు రావాలంటే సైకిలెక్కండి, టీడీపీ, జనసేన జెండా పట్టండి. మీ జీవితాల్లో వెలుగు తెస్తాం. మీ భవిష్యత్తుకు భరోసా ఇస్తాను. మీరు సిద్ధమా? మీరు సిద్ధమైతే నేను సిద్ధం

















# రా! కదలిరా!!

## తెదేపా సభ దృశ్యమాలిక



## వాయిస్ ఆఫ్ యంగ్ ఇండియా సదస్సును జయప్రదం చేయండి..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఈ నెల 29న విజయవాడలో నిర్వహించే వాయిస్ ఆఫ్ ఇండియా సదస్సుకు యువత తరలివచ్చి జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం రాప్తాడు మండల కేంద్రంలో సదస్సు గోడ పత్రికలను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి ఏ.ధనుంజయ, ఏఐఎస్ఎఫ్ రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి బీ.వంశీ మాజీ ఏవైఫ్ నాయకులు జి.దుర్గాప్రసాద్ నియోజకవర్గ కార్యదర్శి ధనుంజయ మాట్లాడుతూ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న నిరుద్యోగ వ్యతిరేఖ విధానాలను యువతకు వివరించి యువతను చైతన్యం చేయడానికి ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కేంద్రంలో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి, విద్య, వైద్యం, ఉపాధి హక్కులను కాలరాస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రకభుత్వానికి వ్యతిరేఖంగా పోరాటాలకు సిద్దమై హక్కులను కాపాడుకోవడం కోసం వాయిస్ ఆఫ్ యంగ్ ఇండియా సదస్సు ఉండ పోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రవి, మురళి, చంద్రశేఖర్ ,నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## టాటా స్త్రైవ్ సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అసిస్టెంట్ ఎలక్ట్రిషియన్ (హౌస్ వైరింగ్) కోర్సు నందు అధిక నాణ్యత గల సాంకేతికత , సౌకర్యాలతో హౌస్ వైరింగ్, ఎలక్ట్రికల్ మెయిన్టెనెన్స్, ఎలక్ట్రికల్ పరికరాల రిపేర్లు నందు శిక్షణ ఇవ్వబడుతుందని అడ్మిషన్స్ హెడ్ పద్మావతి తెలిపారు. అసిస్టెంట్ ఎలక్ట్రిషియన్ (హౌస్ వైరింగ్) శిక్షణతోపాటు ప్రతి విద్యార్థికి కస్టమర్లతో వ్యవహరించడం, ఇంగ్లీష్ నైపుణ్యం, కమ్యూనికేషన్ స్కిల్స్, వ్యక్తిత్వ వికాసం యందు శిక్షణ ఇవ్వబడుతుంది. మూడు నెలల పాటు పోస్టు వ్యవధి ఉంటుందన్నారు. 18 ఏళ్ల నుంచి 30 ఏళ్ల లోపు ఉన్నవారు అర్హులని తెలిపారు. పదవ తరగతి పాస్ ఐటిఐ పాస్/ఫెయిల్, ఇంటర్మీడియట్ పాస్/ఫెయిల్ అయినవారు అర్హులని తెలిపారు. శిక్షణ సమయంలో వారికి వసతి తో పాటు భోజన సౌకర్యాన్ని కల్పించడం జరుగుతుందన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్ అందించడం వారికి 100% ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుందన్నారు. నిరుద్యోగులకు పులివెందులలో శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరముల కొరకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు : 63011 62108. కావున నిరుద్యోగ యువకులు ఈ శిక్షణా కార్యక్రమాలను వినియోగించుకొని ఉపాధి అవకాశములు పొందవలసినదిగా కోరడమైనది.

## ప్రాక్టికల్స్ పేరుతో డబ్బు వసూలు చేస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:
ప్రాక్టికల్స్ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలని అనంతపురం నగరంలో చైతన్య జూనియర్ కళాశాల వద్ద ఎస్ఎఫ్ఐ నాయకులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతురు పరమేష్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం సంబంధించి ప్రాక్టికల్స్ చివరి పరీక్షలు ఫిబ్రవరి 5వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ ప్రారంభమవుతున్నాయన్నారు. దీన్ని అవకాశం గా తీసుకున్న చైతన్య ,నారాయణ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఒక్కొక్క విద్యార్థి నుంచి రూ. 2000 నుంచి పైబడి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. డబ్బులు ఇవ్వనటువంటి విద్యార్థులను మానసికంగా నైతికంగా ఒత్తిడి గురి చేస్తున్నారన్నారు. ప్రాక్టికల్స్ పేరుతో విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేస్తే కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరీక్షలు దగ్గర పడే సమయంలో నారాయణ చైతన్య కళాశాల యాజమాన్యం మొత్తం ఫీజు చెల్లించాలి లేకపోతే పరీక్ష అనుమతి ఇవ్వము ప్రాక్టికల్స్ హాల్ టికెట్ ఇవ్వమని చెబుతూ విద్యార్థులను తీవ్రంగా ఒత్తిడి గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ అంశంపై జిల్లాలో ఆర్ఐఓ స్పందించి విద్యార్థులను వేధింపులు గురి చేస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షుడు భీమేష్, నగర ఉపాధ్యక్షుడు సోము, నగర నాయకులు లచ్చి, చిన్న, సుబ్బరాయుడు, భార్గవ్ రాముడు, గురుస్వామి, శాదిక్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల మహాసమ్మేళనంను విజయవంతం చేయండి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:ఈనెల 31న జిల్లా కేంద్రంలోనీ అంబేద్కర్ భవన్లో నిర్వహించే మాదిగల మాహా సమ్మేళనం సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ చైర్మన్ బిసిఆర్ దాస్ పిలుపునిచ్చారు. శనివారం అనంతపు రం రూరల్ మండలం కురుగుంట గ్రామంలో మాహా సమ్మేళనం పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీఆర్ దాస్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి మాదిగ ఇంటి నుంచి ఒకరిద్దరు తప్పకుండ వచ్చి జాతి భాలాన్ని గౌరవాన్ని, కుల ఔన్నత్యాన్ని తప్పకుండ చూపించాలని పిలుపునిచ్చారు. 31 న డప్పు కళాకారులూ 15మందికి తగ్గకుండా తప్పేట్లతో వచ్చి, అంబేద్కర్ విగ్రహం నుండి,, డప్పు, వాయి ద్యాలతో, వేలాది మందిగా, ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ నాయకులు ఏళ్లట్ల రామకృష్ణ, మాలరాయుడు, మల్లెల శంకర్, చిరంజీవి, జ్యోతి ఆర్ట్స్ రాము, దీక్షిత్, కిషోర్ పాల్గొన్నారు.